నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప / అన్నమయ్య

06 సోమవారం, మే 2024 పేజీలు: 08


# 6న పోస్టల్ బ్యాలెట్‌ను సద్వినియోగం చేసుకోండి

### జిల్లా ఎన్నికల అధికారి విజయ్ రామరాజు

కడప కలెక్టరేట్ మేజర్‌న్యూస్ సార్వత్రిక ఎన్నికల విధుల్లో పాల్గొనే పోలీసు పర్సనల్, అత్యవసర సేవలందించేవారు.. ఈ నెల 6వ తేదీన నిర్వహి స్తున్న పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఎన్నికల విధుల్లో పాల్గొంటూ పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్న జిల్లాలో ఓటు హక్కు కలిగిన వారందరూ ఆయా నియోజక ర్గాలలోని ఫెసిలిటేషన్ కేంద్రాలలో, అలాగే ఇతర జిల్లాలో ఓటు హక్కు కలిగిన వారు జిల్లా కేంద్రంలోని జిల్లా స్థాయి ఫెసిలిటేషన్ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించు కోవాలన్నారు.6న పోలీసు పర్సనల్, అత్యవసర సేవలందించేవారికి పోలీసు పర్సనల్స్, అత్యవసర సేవలందించేవారు, ఇతర ప్రత్యేక విభాగాల (బిఎల్వోలు, ఎస్వోలు, కంట్రోల్ రూమ్ స్టాఫ్, ఆర్వోల ఆఫీస్ స్టాఫ్, డ్రైవర్లు, వీడియో గ్రాఫర్లు, ఫోటోగ్రాఫర్లు, క్లినర్లు) ఎన్నికల విధులు నిర్వర్తించే వారికి ఈ నెల 6వ తేదీన ఆయా నియోజకవర్గ ఆర్వో ఫెసిలిటేషన్ సెంటర్లలో పోస్టల్ బ్యాలెట్ అవకాశాన్ని కల్పించడం జరిగిందన్నారు. తమకు సంబంధించిన నియోజకవర్గాల ఫెసిలిటేషన్ సెంటర్లలో ఈ నెల 6వ తేదీ ఉదయం 7 నుండి సాయంత్రం 5 గం లోపు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.

**పోస్టల్ బ్యాలెట్ నిమిత్తం తీసుకురావాల్సిన పత్రాలు**

ఎన్నికల విధుల అపాయింట్మెంట్ ఆర్డర్, ఓటరు ఐడి కార్డు, ఆధార్ కార్డు, ఎంప్లాయ్ ఐడి కార్డ్పోస్టల్ 4లో

# జగన్ సొంత జిల్లాలోనే

## శాంతి భద్రతలు అధ్వాన్నంగా ఉన్నాయి

**వై.సి.పి. భారీ షాక్, గుడ్‌బై చెప్పిన అంబటి క్రిష్ణారెడ్డి**

**కేంద్రంలో మోడి, రాష్ట్రంలో చంద్రబాబు వస్తేనే అభివృద్ధి**

**ఎ.పి.కి 25 లక్షల ఇండ్లు మంజూరు**

**కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్**



కమలాపురం/యర్రగుంట్ల మేజర్‌న్యూస్ : కడప జిల్లా యర్రగుంట్లలో బిజెపి కార్యకర్తల సమావేశం నిర్వహించారు, ఈ సమావేశానికి కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ హాజరయ్యారు. ఈ సమావేశంలో కూటమి అభ్యర్థులు ఆదినారాయణ రెడ్డి, భూపేష్‌రెడ్డిలను కార్యకర్తలకు పరిచయం చేశారు. ఆదివారం తిప్పలూరు గ్రామంలోని కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ జగన్ సొంత జిల్లాలోనే శాంతిభద్రతలు కనుమరుగయ్యాయని చెప్పారు. పాకిస్తాన్ ప్రజలు రాహుల్ గాంధీని ప్రధాని కావాలని కోరుకుంటున్నారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలో వస్తే దేశ భద్రతకు ముప్పు ఏర్పడుతుందని నిప్పులు చెరిగారు. ఎ.పి. 25 లక్షల ఇండ్లు మంజూరు చేస్తే జగన్ కేవలం స్థలం ఇచ్చి చేతులు దులుపుకున్నారని తెలిపారు.. కాంగ్రెస్ పార్టీకి చెందిన పి.వి.నరసింహారావుకు భారతరత్న ఇచ్చిన ఘనత మోదీ సర్కారుదే అని ఈ సందర్భంగా తెలిపారు. హిందువుల 500 ఏండ్ల కల అయిన అయోధ్య రామమందిరాన్ని నిర్మించిన ఘనత మోదిదేనని ఆయన అన్నారు. త్రిపుల్ తలాక్ రద్దు, 4లో

# జయచంద్రారెడ్డి విజయం ఖాయం

**పెద్దిరెడ్డి కుటుంబ అరాచకాలు సాగవు**

**మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.**



కురబలకోట, మేజర్‌న్యూస్ : తంబళ్లపల్లె నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా దోపిడీ చేసిన పెద్దిరెడ్డి కుటుంబం చేస్తున్న అరాచకాలకు ప్రజలే బుద్ధి చెబుతారని తంబళ్లపల్లి ఎమ్మెల్యేగా దాసరిపల్లి జయచంద్ర రెడ్డి విజయం ఖాయం అయిపోయిందని పెద్దిరెడ్డి కుటుంబం తంబళ్లపల్లె నుండి మూట ముడి సర్దుకోవాలని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హెచ్చరిక చేశారు. ఆదివారం తంబళ్లపల్లె నియోజకవర్గంలోని కురబలకోట మండలం అంగళ్లు జరిగిన రోడ్ షో బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ తంబళ్లపల్లె నియోజకవర్గంలో పెద్దిరెడ్డి కుటుంబం ఇసుక మాఫియా, మైనింగ్ మాఫియా, మద్యం మాఫియా, చివరకు నిరుపేదల భూములు సైతం ఆక్రమించడమే గాక దౌర్జన్యాలు, అరాచకాలు, అక్రమ కేసులతో ప్రశాంతమైన తంబళ్లపల్లె లో శాంతి భద్రతలు కరువై ప్రజలు భయభ్రాంతులతో బతికే స్థితికి తెచ్చారని తీవ్ర విమర్శలు చేశారు. గతంలో టిఎన్ కుటుంబం, కలిచర్ల కుటుంబం ఇలా ఎంతోమంది నాయకులు వచ్చారు కానీ ఇలాంటి అరాచక శక్తులు ఎన్నడూ చూడలేదని ఇలాంటి దోపిడీ దారులను ప్రజలే తగిన బుద్ధి చెప్పి తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్రం జగన్ పాలనలో రావణ కాష్టంగా తయారైందని ముఖ్యమంత్రి నుండి మంత్రులు, ఎమ్మెల్యేలు అడ్డగోలుగా దోచుకుని మాఫియా రాజ్యాంగా తయారు చేశారని దుయ్యబట్టారు. జగన్ 2014లో తండ్రి మృతిని అడ్డం పెట్టుకుని రాజకీయాల్లోకి వచ్చి 2019లో బాబాయిని చంపడంతో బాటు కోడి కత్తి డ్రామా తో పాటు ఒక్క ఛాన్స్ పేరుతో ముద్దులు పెట్టి ప్రజలను మోసం చేసి గెలిచారని చెప్పారు. నాడు జగన్ ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి అమలు కాలేదని మద్య నిషేధం, సిపి ఎస్ రద్దు, విశాఖ రైల్వే జోన్, అమరావతి రాజధాని, కడప స్టీల్ ప్లాంట్, ప్రత్యేక హెూదా, విభజన చట్టంలోని హామీలు, ఇచ్చి అన్నింటినీ తుంగలో తొక్కి రివర్స్ టెండర్రింగ్ పేరుతో రాష్ట్రాన్ని 20 ఏళ్ల వెనక్కి తీసుకు వెళ్లాడని విమర్శించాడు. ఈ అరాచక శక్తుల పాలనలో ప్రభుత్వ రంగ సంస్థలు, స్థానిక సంస్థలు నిర్వీర్యంతో పాటు పాలన గాలికి వదిలి ప్రజా సంక్షేమం మరచి అడ్డగోలుగా దోపిడీ చేసుకోవడం తప్ప ఎలాంటి అభివృద్ధి చేయలేదని దుయ్యబట్టారు. పోలవరం ప్రాజెక్టును అటకెక్కించి రాజధాని తో మూడు ముక్కలాటలాడి, నవరత్నాల పేరుతో నవ మోసాలు చేసి ఆంధ్ర రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టారని ఎద్దేవా చేశారు. బటన్ నొక్కుడు కార్యక్రమంతో పది రూపాయలు పేదలకు వేసి వారి నుండి వంద రూపాయలు దోచుకుని దాచుకున్నారని రాబోయే ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడగానే దాచుకున్నదంతా వడ్డీతో సహా కక్కిస్తామని హెచ్చరించారు. రైతులకు చెందిన పట్టాదార్ పాస్ పుస్తకాలపై జగన్ ఫోటో ఎందుకని ప్రశ్నించారు. గతంలో నాతోపాటు కిరణ్ కుమార్ రెడ్డి సీఎంలుగా పని చేశామని ఏనాడైనా పట్టాదారు పాస్బుక్కులపై మా ఫోటోలు వేసుకున్నామా నేటి ఈ దుష్ట ముఖ్యమంత్రి రైతుల భూములపై కన్నేసి దోచుకోవాలని చూస్తున్నాడని జగన్ ఫోటో గల పాస్ బుక్ తో పాటు ల్యాండ్ టైటిలింగ్ జీవో కాపీని బహిరంగ సభలో జనాల హర్షద్వానాల మధ్య చించివేశాడు. నేడు వైకాపా ప్రభుత్వం ప్రవేశపెట్టిన మేనిఫెస్టో అట్టర్ ఫ్లాప్ అయిందని ఎన్డీఏ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో సూపర్ హిట్ అని హర్షద్వానాల మధ్య ప్రకటించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ పై మొదటి సంతకం చేసి రైతుల భూములపై తెచ్చిన భూహక్కు చట్టాన్ని రద్దు చేస్తానని, యువతకు ఉద్యోగాల అవకాశాలు కల్పిస్తామని వాలంటీర్లకు పదివేల వేతనం చెల్లిస్తామని నిరుద్యోగులకు 3000 భృతి చెల్లిస్తామని, రాష్ట్రానికి భారీ ఎత్తున పరిశ్రమలు ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించి ఆదుకుంటామన్నారు. 6లో

# పోస్టల్ బ్యాలెట్‌లో కూటమిదే జోరు

**కూటమికి జై కొట్టిన ఉద్యోగులు**

**మెజార్టీ ఓట్లు కూటమికే**

**భారీగా ప్రలోభాల పర్వం**



అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్: ఆదివారం జరిగిన పోస్టల్ బ్యాలెట్‌లో ఉద్యోగులు పెద్ద ఎత్తున కూటమికి జై కొట్టారని సమాచారం అందుతుంది. గతంలోనే వైకాపా ప్రభుత్వానికి ఉద్యోగులు వ్యతిరేకంగా ఉన్నారని ఊహాగానాల నేపథ్యంలో ఆదివారం జరిగిన పోస్టల్ బ్యాలెట్‌లో వారు తమ అసంతృప్తిని ఓటు రూపంలో చూపించారనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. ముఖ్యంగా ప్రభుత్వ ఉపాధ్యాయులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున కూటం వైపు మొగ్గు చూపారని, సచివాలయ ఉద్యోగులు, అంగన్వాడి, ఇతర ఉద్యోగస్తులు వైకాపాకు అనుకూలంగా ఓ ట్లు వేసినట్లు అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సార్వత్రిక ఎన్నికలకు తొలి అడుగు అయిన పోస్టల్ బ్యాలెట్లో ఎన్నిక లలో పాల్గొనే సిబ్బంది ఓట్లు వైకాపాకు కొంచెం ఇష్టం కొంచెం కష్టం అనేలా పరిస్థితులు కనిపిస్తున్నాయని పలువురు తెలియజేస్తున్నారు.

**పోస్టల్ బ్యాలెట్‌లో భారీగా ప్రలోభాలు**

ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఓటు కీలకంగా పరిగణిస్తున్న సమయంలో ఆదివారం జరిగిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌లో ఓట్ల కోసం పార్టీలు భారీగానే ప్రలోభాలు చేశారని భారీగా విమర్శలు వస్తున్నాయి. కొన్ని పార్టీలు మూడువేల రూపాయలు పంచి మరి ఓట్లు కొనుగోలు చేశారని, అలాగే రైల్వే కోడూరు నియోజకవర్గంలో వివిధ 4లో

# టిడిపికి అండగా క్షత్రియులు

**రాజంపేటలో జోరుగా టిడిపి ప్రచారం -అసమ్మతులను ఏకం చేస్తున్న జగన్ రాజు**

**రాజుల ఓటు టిడిపి వైపు - సమిష్టిగా పనిచేస్తున్న నాయకులు**

**పసుపు జెండా ఎగరడమే లక్ష్యం అంటున్న జిల్లా అధ్యక్షులు**



అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ : రాజంపేట నియోజకవర్గంలో టిడిపిలో ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది జోరు కనిపిస్తుంది. ముఖ్యంగా రాజంపేట నియోజకవర్గంలో కీలకంగా ఉన్న క్షత్రియ సామాజిక వర్గం పూర్తిగా టిడిపికి అండగా నిలిచేందుకు ముందుకు రావడం, అందుకు టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ రాజు ముందుండి చొరవ తీసుకొని అందర్నీ ఏకం చేస్తుండడం, రాజంపేటలో ఎట్టి పరిస్థితుల్లో పసుపు జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పనిచేస్తుండడంతో టిడిపిలో నూతన ఉత్సాహం కనిపిస్తుంది. నియోజకవర్గంలో కాపులతో పాటు క్షత్రియులకు కూడా గెలుపోవటములలో కీలకపాత్ర ఉంది. అలాంటి కీలకమైన సామాజిక వర్గానికి ఎప్పటినుండో ప్రాతినిధ్యం వహిస్తున్న వారంతా ఒక్క తాటిపైకి వచ్చి పార్టీలకతీతంగా టిడిపికి మద్దతు ఇచ్చేలా ప్రత్యేక చర్యలు చేపడుతుండడంతో ఈసారి రాజంపేట 4లో

# కూటమి అభ్యర్థులను ఆశీర్వదించండి



బి.కొత్తకోట, మేజర్ న్యూస్ : తెలుగుదేశం, బీజేపీ, జనసేన పార్టీల కూటమి అభ్యర్థులు రాజంపేట పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి, తంబళ్లపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి దాసరిపల్లి జయచంద్ర రెడ్డిలను ఆశీర్వ దించాలని బిజెపి బి. కొత్తకోట మండల అధ్యక్షుడు దేరంగుల రామ దాసు కోరారు. ఆదివారం బి. కొత్తకోట నగర పంచాయతీ పరిధిలో తెలుగు దేశం పార్టీ నాయకులతో కలిసి ఆయన సార్వత్రిక ఎన్నికల ప్రచారం చేప ట్టారు. ఈ సందర్భంగా బి.కొత్తకోట నగర పంచాయతీలోని తాకటం వారి పల్లి, బాలసాని పల్లి, మండలంలోని బీరంగి, గుడిపల్లి, జరప్పల్లి, చలి మామిడి గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి కరపత్రాలను అందజేస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికి కమలం పువ్వు గుర్తుపైన, తంబళ్లపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి దాసరిపల్లి జయచంద్ర రెడ్డికి సైకిల్ గుర్తు పైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, బిజెపి, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ తీరును పరిశీలించిన జె బీఎన్ పి ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి రవిశంకర్



కడప సిటి మేజర్ న్యూస్: పులివెందుల నియోజకవర్గంలో ఆదివారం 5 వ తేదీ జరిగిన శాసనసభ, పార్లమెంటు ఎన్నిక లకు సంబంధించిన ఎన్నికల్లో పోస్టల్ బ్యాలెట్ తీరును పులి వెందుల శాసస నభ జై భారత్ నేషనల్ పార్టీ పులివెందుల అసెంబ్లీ అభ్యర్థి దాసరి రవిశం కర్ పరిశీలించారు గతంలో ఎన్నడూ లేని విధంగా ఉద్యోగ, ఉపాధ్యా యులు ఈ ఎన్నికల్లో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని ఆయన తెలిపారు ఇందులో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగ లేదని రవి శంకర్ తెలిపారు

# వైసీపీ తరపున కువైట్ ఎన్ఆర్ఐల ప్రచారం



రైల్వే కోడూరు మేజర్ న్యూస్. రైల్వేకోడూరు పట్టణం లోని చిట్వేల్ రోడ్డు నందు ఎన్ఆర్ఐల ప్రచారాన్ని ఘనం గా నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల అమలు కార్య క్రమాన్ని ఇంటింటికి ప్రచారాన్ని నిర్వహిస్తున్నామని వారు అన్నారు. వందల మంది కువైట్ నుండి రైల్వే కోడూరు కు వచ్చి వైసీపీ తరపున ప్రచారాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు ప్రచారాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. ఎర్రటి ఎండను సైతం లెక్కచేయకుండా ప్రచారాన్ని ఐదు మండ లాల్లో చేస్తున్నామని వారు తెలిపారు. కార్యక్రమంలో ఇలియాస్ ముమ్మది బాలిరెడ్డి, నాయిని మహేశ్వర్ రెడ్డి, రమణ యాదవ్, ఓ ఎందిన నాగరాజు, కళ్యాణ్, సురేష్ రెడ్డి, గంగిరెడ్డి హనుమంత రెడ్డి, హుస్సేన్ గబ్బర్, అప్పర అలీ , వజ్ర శేఖర్ రెడ్డి, పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు : సిఐ



ఖాజీపేట మేజర్ న్యూస్: ప్రశాంత వాతా వరణంలో ఎన్నికలను నిర్వహించడమే పోలీ సులు ధ్యేయమని సిఐ రామంజులు పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్ ఆదేశాల మేరకు ఖాజీపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఖాజీపేట పి.ఎస్ సి.ఐ రామాం జులు ఆధ్వర్యంలో పోలీస్, బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. క్రిటికల్ గ్రామాలైన దుంపలగట్టు, తుడుముల దిన్నె, మిద్దూరు, ఏటూరు, త్రిపురవరం కొమ్మలూరు గ్రామాలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు ప్రజల్లో ఉన్న భయాం దోళనను పోగొట్టి, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రశాంత వాతావరణం కల్పించడమే పోలీసుల ధ్యేయ మని ప్రజల్లో భరోసా కల్పించారు. కార్యక్రమంలో ఖాజీపేట సిఐ రామాం జులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వైఎస్ షర్మిలారెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలి

## రోడ్ షోలో డాక్టర్ వైయస్ సునీత రెడ్డి



జమ్మలమడుగు మేజర్ న్యూస్ జాతీయ పార్టీ కాంగ్రెస్ కడప పార్లమెం టు అభ్యర్థి షర్మిల రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించా లని డాక్టర్ వైయస్ సునీత రెడ్డి ప్రజలకు రోడ్ షోలో పిలుపు నిచ్చారు ఆదివారం ఎం.సునీత రెడ్డి జమ్మలమడుగు నియోజకవర్గంలో పెద్దముడియం మండలంలోని పెద్దపసు పుల గ్రామంలో ఎనిమిదిన్నర గంటల నుండి వీధి వీధి తిరుగుతూ కడప పార్లమెంట్ అభ్యర్థి వైయస్ షర్మిల రెడ్డికి హస్తం గుర్తుకు ఓటేసి అఖండ మెజారిటీతో గెలిపించమని పెద్ద పసుపు లో గ్రామ ప్రజలను అభ్యర్థించారు. తదుపరి జమ్మలమడుగు పట్టణంలోని మోరగుడి 3రోడ్ల దగ్గర జమ్మలమడుగు ఇండిపెండెంట్ అభ్యర్థి అల్లే ప్రభావతి కారులో వెళ్తుండగా ప్రచార వ్రతం దిగి వైయస్ సునీత రెడ్డి ఎంపీ అభ్యర్థి వైయస్ షర్మిల రెడ్డిని గెలిపించాలని కోరారు. అక్కడి నుంచి రామిరెడ్డి పల్లె మోటు, పెద్ద పసుపుల మోటు, తేరు రోడ్డు, పాత బస్టాండ్,ఆర్టీసీ బస్టాండ్, శ్రీకృష్ణదేవరాయల విగ్రహం వరకు వైయస్ సునీత రోడ్ షో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు ఎమ్మెల్యే అభ్యర్థి పాముల బ్రహ్మానంద రెడ్డి, జమ్మలమడుగు నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ పాసర్ల ప్రసాద్, పిసిసి అధికార ప్రతినిధి గూనూరు వెంకట్రావు, కాంగ్రెస్ నాయకులు శివమోహన్ రెడ్డి, ఎస్సీ ఎస్ట్ స్టేట్ సెక్రటరిలు పాలాజీ వెంకటస్వామి, మర్రి ప్రకాశం కడప జిల్లా మీడియా అధ్యక్షులు భూతమాపురం వెంకట సుబ్బారావు, యూత్ అధ్యక్షుడు గంధం సునీల్. సిపిఐ ప్రసాద్, సీపీఎం విజయ్‌కుమార్ మైలవరం, పెద్దముడి యం మండల అధ్య క్షులు, కార్యదర్శులు,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం

## బి. కొత్తకోటలో కాంగ్రెస్ రోడ్డు షో



బి. కొత్తకోట, మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీతోనే సంక్షేమం రాష్ట్ర అభి వృద్ధి జరుగుతుందని కాంగ్రెస్ రాష్ట్ర మీడియా సెల్ చైర్మన్ డాక్టర్ తులసి రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం తంబళ్లపల్లె నియో జక వర్గం బి. కొత్త కోటలో మిత్రపక్ష మైన సీపీఐ తో కలిసి పట్టణంలో రోడ్ షోలో పాల్గొని, కాంగ్రెస్ పార్టీ నాయ కులు ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. బి. కొత్తకోట పట్టణంలో ప్రజలు అడు గడుగు నా బ్రహ్మరథం పట్టారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా స్థానిక జ్యోతి బస్టాం డులో రోడ్ షో కార్యక్రమంలో డాక్టర్ తులసి రెడ్డి, తంబళ్లపల్లె నియో జక వర్గ కాంగ్రెస్ అభ్యర్థి యం.యన్. చంద్రశేఖర్ రెడ్డి, రాజంపేట పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి షేక్ బషీద్, సీపీఐ నియోజకవర్గ నాయకులు మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలోని వైకాపా ప్రభుత్వం మన రాష్ట్రానికి రాహుకేతు వులుగా దాపురించాయని ధ్వజమెత్తారు. ప్రత్యేక హెూదా ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వకుండా, కడప జిల్లాలో స్టీల్ ప్లాంట్ నిర్మించకుండా పోలవరాన్ని పూర్తి చేయకుండా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిందన్నారు. తంబళ్ల పల్లి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా యం.యన్. చంద్రశేఖర్ రెడ్డి, రాజంపేట పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి బషీద్‌ను గెలిపించాలని ప్రజలను కోరారు. తంబళ్ల పల్లె కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ తనను గెలిపిస్తే ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటానన్నారు. బిజెపి చేతిలో టిడిపి, వైసిపి కీలుబొమ్మలని ఏ పార్టీకి ఓటు వేసిన బిజెపికి వేసినట్లేనని రాజంపేట పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి షేక్ బషీద్ అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కే కే పల్లి కృష్ణారెడ్డి, ఎస్పీ ఖాదరవల్లి, రఘు, బషీద్‌ఖాన్, కాంగ్రెస్, సీపీఐ, నాయకులు పాల్గొన్నారు.

# గడికోట ద్వారకనాథ్ రెడ్డి సమక్షంలో 20 కుంటుంబాలు టీడీపీలో చేరిక



రామాపురం మేజర్ న్యూస్:- మండలములోని కల్పనాయిని చెరు వు గ్రామము గాలం గుండ్లకు చెంది న 20 కుటుంబాలు వైసీపీ పార్టీని వీడి మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారక నాథ్ రెడ్డి సమక్షంలో ఆదివారం టీడీపీలో చేరారు, అనంతరం మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క టీడీపీ కార్యకర్త తెలుగుదేశం పార్టీ విజయం కోసం కృషి చేయాలని అన్నారు, పార్టీలో చేరిన వారిలో పూసపాటి రామసుబ్బయ్య, నాగేశ్వరరావు, వెంకట స్వామి, సురేంద్ర, రాజు, సుబ్బరావు, వెంకటేష్, సుబ్బ య్య, పూజలయ్య, వెంకట రమణ, రవీంద్ర, రమంజి ఉన్నారు

# సంక్షేమాభివృద్ధి సిఎం జగన్‌తోనే సాధ్యం



వేంపల్లె మేజర్ న్యూస్: రాష్ట్రాభివృద్ధికి, ప్రజల సంక్షేమా భి వృద్ధి సిఎం వైఎస్ జగన్మో హన్‌రెడ్డితోనే సాధ్యపడుతుందని వైఎస్సార్‌సీపీ నేతలు యువ రాజ్ రెడ్డి, ఎస్వీ సతీష్ రెడ్డి, రవికు మార్ రెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక వడ్డెరవీధి, దేవళంవీధి, గాండ్లవీధి, ముత్తరాజువీధి, ప్రియాతోట, భరత్‌నగర్, రెడ్డయ్య కాలనీ, గాజుల పేట ఆయా ప్రాంతాల్లో ఎన్నికల ప్రచా రం నిర్వహించారు. సిఎం జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై కరపత్రా లు పంపిణీ చేసి ప్రజలకు అవగాహన కల్పించారు. వచ్చే సార్వ త్రిక ఎన్నికల్లో పులివెందుల నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి సిఎం వైఎస్ జగన్, కడప ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌లకు తమ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి, జేసిఎస్ కన్వీనర్ ఆర్.శ్రీనివాసులు, ఎంపిపి ఎన్.లక్ష్మి గాయిత్రీ, ఎంపిటిసిలు, వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆలోచించి ఓటు వేయండి

## ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ బద్వేలు నియోజకవర్గం పరిధి పోరుమామిళ్ల మండలం బొప్పా పురం, చెన్నారెడ్డిపేట గ్రామాలలో ఎమ్మెల్సీ డీసీ గోవిం దరెడ్డి స్థానిక నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో బద్వేల్ నియోజక వర్గం 2100 కోట్లతో అన్ని వర్గాల కు సంతృప్తి స్థాయిలో సంక్షేమ పథకాలను అందించడం జరిగిందన్నారు. ఎప్పుడూ లేని విధంగా 1500 కోట్లతో బద్వేల్ నియోజక వర్గాన్ని అన్ని రకాలు గా అబివృద్ధి చేయడం జరిగిందన్నారు. కావున మళ్ళీ సంక్షేమం, అబి వృద్ధి కార్యక్రమాలు జరగాలంటే ఆలోచించి మళ్ళీ జగనన్నను ఆశీర్వదిం చాలన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న సుధమ్మ, ఎంపీగా పోటీ చేస్తున్న వైఎస్ అవినాష్ రెడ్డిలకు ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని ఇంటింటికి వెళ్లి ఓటర్లను ఆప్యాయతతో పలకరిస్తూ అభ్యర్థిం చడం జరిగింది. కార్యక్రమంలో పోతిరెడ్డి నాగార్జున రెడ్డి, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి,వైస్ ఎంపీపీలు సి భాష, రాజశేఖర్, సర్పంచ్ రఘు నాథరెడ్డి, జేసీఎస్ కన్వీనర రమణారెడ్డి, ఉప సర్పంచ్ వెంకట్ రెడ్డి, రఘునాథరెడ్డి, నారా యణరెడ్డి, రాళ్లపల్లి నరసింహులు, ఎంపీటీసీలు ఇషాక్, గురప్ప, వెంకటే శ్వర్లు, మస్తాన్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజీవ్‌బాషా, జిల్లా సెల్ ప్రధాన కార్యదర్శి బాబు, పోల్ రెడ్డి, శివయ్య, రామకృష్ణ, మదిలేటి, బడే సాబ్, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉప్పలపాడు గ్రామంలో 100 కుటుంబాలు ఎన్డీఏ కూటమిలో చేరిక

## కండువా కప్పి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్సీ దేవగుడి



జమ్మలమడుగు మేజర్ న్యూస్ జమ్మలమడుగు మండలం ఉప్పల పాడు గ్రామానికి చెందిన సుమారు 100 కుటుం బాలకు కండువా కప్పి కూటమి లోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారా యణ రెడ్డి కండువ గపి ఆహ్వానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తానని పాత కొత్త కలియుగను కలుపుకొని అభివృద్ధి పథంలో నడిపిస్తామని ప్రతి ఒక్కరూ కష్టపడి రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి వేయించి పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నా కుమారుడు చదిపిరాళ్ల భూపేష్ సుబ్బారామి రెడ్డి ని ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆదినారాయణ రెడ్డికి కమలం గుర్తుకు ఓటు వేసి వేయించి సోదరుడు చదిపిరాళ్ల ఆదినారాయణ రెడ్డి అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కోరారు ఎన్డీఏ ప్రభుత్వం అధికా రంలోకి వస్తే రాష్ట్రం ఎంతో అభివృద్ధి జరుగుతుందని అభివృద్ధి వల్ల గతంలో ఆదినారాయణ రెడ్డి నియో జకవర్గంలో ఎంత అభివృద్ధి చేశారని అన్నారు ఈ అభివృద్ధిని చూసి ప్రతి ఒక్కరు ఎన్డీఏ కూటమి అభ్యర్థులను ఇరువురిని గెలిపించే బాధ్యత ప్రతి కార్యకర్తవోయి ప్రతి నాయకునిపై ప్రజలపై ఉందని తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం, బిజెపి, జనసేన, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## జగన్మోహన్ రెడ్డిని మళ్ళీ ఆశీర్వదించండి



చెన్నూరు మేజర్ న్యూస్ : సంక్షేమ సారధి వై.యస్ జగన్మోహన్ రెడ్డిని మళ్ళీ ఆశీర్వదించాలని వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మా రాజేంద్రప్రసాద్ రెడ్డి ఉప్పరపల్లి గ్రామ ప్రజలను అభ్యర్థించారు. మండలంలోని ఉప్పర పల్లి గ్రామ పంచాయతీలోని గ్రామాల్లో ఆదివారం ఉదయం స్థానిక నాయకులు, కార్య కర్తలు, యువకులతో కలిసి వైసిపి కడప పార్లమెంట్ అభ్యర్థి వై.ఎస్ అవినాష్ రెడ్డి,కమలాపురం ఎమ్మెల్యే అభ్యర్థి పి.రవీంద్రనాథ్ రెడ్డిలకు మద్దతుగా ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సంద ర్భంగా ఆయన పంచాయతీలోని ఇంటింటికి తిరిగి జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు,గ్రామానికి చేసిన అభివృద్ధిని క్షుణ్ణంగా వివరించారు. మే 13న జరగనున్న ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వైసీపీ పార్టీ ఫ్యాన్ గుర్తుకు వేసి ఇరువురిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్య ర్థించారు. కార్యక్రమంలో మండల నాయకులు,ఆయా స్థానిక నాయ కులు, కార్యకర్తలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పులివెందులలో కాంగ్రెస్ జెండా ఎగురుతుంది

### డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి

వేంపల్లె మేజర్ న్యూస్: ప్రస్తుతం జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో పులివెందుల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురుతుందని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈసారి ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఓడిపోవడం, కాంగ్రెస్ అభ్యర్థి గెలవడం తథ్యమన్నారు. పులివెందుల నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిలో సింహభాగం కాంగ్రెస్ పాలనలో జరిగిందన్నారు. జెఎన్టీయూ, ట్రిపుల్ ఐటీ, అంతర్జాతీయ పశుపరిశోధన కేంద్రం, శిల్పారామం, రింగురోడ్లు, సిమెంట్ రోడ్లు, పైడిపాళెం రిజర్వాయర్, ఇవన్నీ కాంగ్రెస్ పాలనలో జరిగాయన్నారు. జగన్ పాలనలో పులివెందుల అసాంఘిక శక్తులకు అడ్డాగా మారిందని, మద్య, జూదం, బెట్టింగ్‌లు ఎక్కువయ్యాయని మండిపడ్డారు. పులివెందుల నియోజకవర్గం ప్రగతిపథంలో పయనించాలంటే జగన్ ఓడిపోవాలి, కాంగ్రెస్ గెలవాలని తులసిరెడ్డి అన్నారు.

## చంద్రబాబు ముఖ్యమంత్రి అవుతారు : చంద్రమ్మ



పీలేరు మేజర్ న్యూస్ ఈనెల 13న జరిగే ఎన్నికలలో నారా చంద్రబాబు నాయుడు తప్పకుండా ముఖ్యమంత్రి అవుతారని రాజంపేట బిజెపి అభ్యర్థి మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి పీలేరు నియోజకవర్గం టిడిపి అభ్యర్థి జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అఖండ మెజారిటీతో గెలుస్తారని పీలేరు నియోజకవర్గం వడ్డెర సంఘం మహిళా విభాగమ అధ్యక్షురాలు స్థానిక సీతారాముల లక్ష్మణ హనుమాన్ ఆలయ ధర్మ కర్తల మండలి అధ్యక్షురాలు బి చంద్రమ్మ ఆదివారం తెలిపారు. 14 సంవత్స రాలు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు వడ్డెర్లు గ్రామాలు వదిలి పోకుండా పనికి ఆహార పథకం కింద ఉపాధి కల్పించడంతో వారి ఇండ్లలో గాదెలనిండా బియ్యం ఉండేదని ప్రస్తుతం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఇస్తున్న బియ్యంపై ఆధారపడి ఉన్నారని వడ్డెర్లకు కావలసిన పనిముట్లు మంజూరు చేయించారని ప్రతి సంవత్సరం రంజాన్ తోఫా సంక్రాంతి కానుక పంపిణీ చేశారని చంద్ర బాబు పాలనలో వడ్డెర్లు ఆర్థికం గా సాంఘికంగా విద్యాపరంగా అభివృద్ధి చెందాలని చంద్రమ్మ తెలిపారు.

## మంచి రోజులు వస్తున్నాయి



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ తెలుగుదేశంపార్టీ యువనాయకులు, రాజకీయ జియువ నాయకులు మెట్టుపల్లె అమల్‌రెడ్డి నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ కడప పార్లమెంటరీ తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి కూనపురి రామునాయుడు, నందమూరి యువ సేవాసమితి అధ్యక్షుడు గోమేధికమ్ సుదర్శన్, ఉపాధ్యక్షుడు సిజె.వెంకట సుబ్బయ్య, కార్యదర్శులు సిజె. సమర, తాటి సుధాకరయాదవ్, ఎస్.సురేష్‌కుమార్, పి.గంగాధర్ పాల్గొన్నారు

## 92 శాతం నమోదైన పోస్టల్ బ్యాలెట్



జమ్మలమడుగు మేజర్ న్యూస్ ఉద్యోగస్తులు 92 శాతం వాళ్ళ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు ఆదివారం జమ్మలమడుగు పట్టణంలో 1632 గాను 1503 మంది ఉద్యోగస్తులు వారి ఓటు హక్కును ఉపయో గించుకున్నారు పోస్టల్ బ్యాలెట్ బాటిల్ ప్రశాంతంగా జరిగాయని ఎన్నికల అధికారి ఆర్డీవో శ్రీనివాస్ తెలిపారు ఆదివారం ఉదయం నుండి ఉద్యోగస్తులు క్యూ లైన్‌లో నిలబడి వారి ఓటు హక్కును వినియోగించు కుంటున్నారు సాయంత్రం ఐదు గంటల వరకు కాబట్టి 92 శాతం పూర్తి అయినట్లు అధికారులు తెలిపారు అనంతరం ఎన్నికల అధికారి మాట్లాడుతూ రాబోయే 13వ తేదీ ప్రశాంతంగా వారి ఓటు హక్కును వారు వినియో గించుకొని ప్రశాంతంగా ఓటు సభ్యులు చేసుకోవాలని కోరారు ఇలాంటి సమస్యలు జరిగినా కల్చర్ తప్పవని గట్టి బందోబస్తు ఉంటుందని బందోబస్తు వల్ల ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా కఠిన చర్యలు తప్పవని హెచ్చ రించారు ఉద్యోగస్తులు ప్రశాంతంగా క్యూలైన్లో నిలబడి వారి ఓటు హక్కు సద్విని చేసుకోవడం చాలా సంతోషదాయకమని అన్నారు.

## జగన్ ప్రభుత్వాన్ని గద్దె దించాలి రితీష్ రెడ్డి



అట్లూరు, మేజర్ న్యూస్: త్వరలో రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో బద్వేల్ నియోజకవర్గ వ్యాప్తంగా ఏడు మండలాలలో నాయకులు కార్యకర్తలు వైసిపి పార్టీని వీడి టిడిపి లోకి చేరికలు కొనసాగు తున్నాయి, ఆదివారం అట్లూరు మండలంలోని మాడపూరు గ్రామపంచా యతీ పరిధిలోని కోనరాజుపల్లె గ్రామంలో బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్, యవ నాయకుడు రితీష్ రెడ్డి, ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి అరవ శ్రీనివాసులు రెడ్డి నందగోపాల్ రెడ్డి, ఎంపీపి ఇన్చార్జ్ పోతిరెడ్డి రెడ్డయ్య, టిడిపి మండల అధ్యక్షుడు మల్లికార్జున రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు అమర్నాథ్ రెడ్డి లకు వైకాపా నాయకుడు పరంధామ రెడ్డి వారికి బ్యాండు పూలమాలతో స్వాగతం పలికికారు అనంతరం వారి అనుచరులతో కలిసి పలు కుటుంబాలు టిడిపిలో చేరాయి అనంతరం రితీష్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ఏవైతే సమస్యలు ఉన్నాయో అవన్నీ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే వంద రోజుల్లో సమస్యలను పూర్తిగా పరిష్కరిస్తామనీ బద్వేల్ అభివృద్ధి చెందాలంటే ఎన్డీఏ కూటమి అభ్యర్థి బొజ్జ రోషన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బిజెపి కమలం గుర్తుపై ఓటు వేసి అందరి చేత వేపించిచాలని టిడిపి బిజెపి జనసేన నాయకులను కార్యకర్తలను అభిమానులను కోరారు బద్వేల్ ఎన్డీఏ అభ్యర్థి బొజ్జ రోషన్న గెలిస్తే బద్వేల్ పేరు ఢిల్లీలో వినిపిస్తుందని దానికి ప్రతి ఒక్కరూ కృషి చేయా ల్సిన అవసరం ఉందన్నారు ఈ కార్యక్రమంలో మద్దిక పుల్లారెడ్డి, కొల్లు వెంకటసుబ్బారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, చెంచిరెడ్డి, మీనాక్షి రెడ్డి, సిపిఎం శేషారెడ్డి, గురు ప్రసాద్ రెడ్డి ,గంగిరెడ్డి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకై కాంగ్రెస్ పార్టీని ఆదరించండి

### ఎమ్మెల్యే అభ్యర్థి మల్లెల పవన్ కుమార్ రెడ్డి

మదనపల్లె,మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకై కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లెల పవన్ కుమార్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు.ఆదివారం మదనపల్లి నియోజకవర్గం,రామసముద్రం మండలంలో మల్లెల పవన్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ముగవాడి,గుండ్లపల్లి ఇతర పల్లెలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు విస్తృతంగా ప్రచారం నిర్వహించాయి.ఈ సందర్భంగా మల్లెల పవన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పది సంవత్సరాలు తాను మదనపల్లి నియోజకవర్గం ప్రజలకు ఎంతో సేవ చేశానని,తనను మదనపల్లి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలిపిస్తే మరింత సేవ చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు.రాష్ట్రంలోని అధికార వైసిపి,ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీల ప్రజలకు ఒరిగింది శూన్యమన్నారు.రాష్ట్ర ప్రయోజనాలను కేంద్రం ముందు తాకట్టు పెట్టారని విమర్శించారు.ప్రత్యేక హోదాపై కేంద్రాన్ని నిలదీసే దమ్ము రెండు పార్టీలకు లేదన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ మెప్పు కోసం చంద్రబాబు నాయుడు, జగన్మోహన్ రెడ్డిలు పోటీ పడుతున్నారని విమర్శించారు.రాష్ట్రానికి ప్రత్యేక హోదా,ప్రత్యేక ప్యాకేజీ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రజలు హస్తం గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని ఆదరించాలన్నారు. మదనపల్లి నియోజకవర్గంలో పోస్టల్ బ్యాలెట్ క్రమ సంఖ్య 3 బటనుపై ఓటు వేసి తనను అత్యంత మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## త్యాగానికి మరో పేరు క్షత్రియులు ఎంపీ, ఎమ్మెల్యే



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ రైల్వే కోడూరు లోని రాజ్ కన్వెన్షన్ హాల్ నందు నియోజకవర్గంలోని క్షత్రియులు మనసున్న మహానుభావులని మొదటి నుండి తాను అల్లూరి సీతారామరాజు వీర అభిమానిని ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి అన్నారు. ఆదివారం రైల్వేకోడూరు నియోజకవర్గంలోని క్షత్రియుల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో న్యాయకత్వం అంటే క్షత్రియులదేనని ఆయన అన్నారు. పశ్చిమగోదావరి తూర్పుగోదావరి జిల్లాల్లో రెండు లక్షలు జనాభాలో అందులో 500 మంది క్షత్రియులు మాత్రమే ఉంటారని ఆ వర్గానికి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వగా లక్షలాదిమంది ఉన్న గెలిచేది క్షత్రియ ఎమ్మెల్యే అని ఆయన అన్నారు. జనరల్ నియోజకవర్గమని ఈ సారి వారికి ఎమ్మెల్యే టికెట్ కూడా వచ్చేటట్లు తన వంతు కృషిచేసి ఇప్పించడం జరుగుతుందని వారు క్షత్రియలకు హామీ ఇచ్చారు. ముఖ్యంగా రైల్వే కోడూరు నియోజకవర్గంలో క్షత్రియులు ఒకే మాటపై ఉండి రానున్న ఎన్నికలలో తప్పక ఎమ్మెల్యేగా కోరముట్ల శ్రీనివాసులను, ఎంపీగా తనను ఆశీర్వదించాలని ఆయన వారిని కోరారు. ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ నియోజకవర్గంలో భూధందాలు అన్యాయమైన పనులు తాను చేయలేదని మనసున్న క్షత్రియులు తనకు మద్దతు ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో సూరప రాజు శివ రామరాజు, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ ముప్పాల హేమన వర్మ, కే జి ఎఫ్ సినిమా విలన్ గరుడ, మార్కెట్ కమిటీ చైర్మన్ ముద్దలూరు సుబ్బరామరాజు, చంద్రరాజు, దినకర్ రాజు, లౌడి సిద్దేశ్వర రాజు,పందేటి జనార్దన్ రాజు, సుబ్బరాజు, వైసీపీ నాయకురాలు వడ్డీ అన్నపూర్ణ సునీల్, గునిశెట్టి రమేష్, ముజీబ్, కోడూరు మస్తాన్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎంపీ మిథున్ రెడ్డిని, ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ను ఘనంగా సన్మానించారు.

## విద్యుత్ ఘాతంతో రైతు మృతి



ఖాజీపేట మేజర్ న్యూస్: ఖాజీపేట మండల కేంద్రం పరిధిలోని సిద్ధాంతపురం గ్రామంలో ఆదివారం విద్యుత్ ఘాతంతో కందుల రామిరెడ్డి (48) రైతు మృతి చెందినట్లు స్థానిక పోలీసులు తెలిపారు. పోలీసుల తెలిపిన వివరాలు ప్రకారం మండల కేంద్రంలోని సిద్ధాంతిపురం గ్రామానికి చెందిన రైతు కందుల రామిరెడ్డి తన వ్యవసాయ భూమిలో బోరు మోటారును ఆన్ చేయడానికి వెళ్లి మృత్యువాత పడ్డారని. కుటుంబ సభ్యులు గమనించి ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెంది నట్లు వైద్యులు తెలిపారని పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రామాంజులు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని రిమ్స్ తరలించామన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం

ఖాజీపేట మేజర్ న్యూస్: ఖాజీపేట మండలం చెన్న ముక్కపల్లె లో కాంగ్రెస్ పార్టీ ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ మైదుకూరు ఎమ్మెల్యే అభ్యర్థి గుండ్లకుంట శ్రీరాములు మండల పరిధిలోని చెన్నముక్కపల్లె లో విస్తృతంగా పర్యటించారు. ఇంటింటకీ తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ పథకాలను ప్రతి ఒక్కరికి వివరించి హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాగానే ఉపాధి హామీ రోజు కూలీలకు రూ.400 పెంచుతామని, అలాగే రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని, గిట్టుబాటు ధర కల్పిస్తామని, పేద పిల్లలకు ఎల్‌కెజి నుంచి పీజీ వరకు ఉచిత విద్యా అందిస్తామని గుండ్లకుంట శ్రీరాములు అన్నారు. పేదల అభివద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అందుకే ప్రజలంతా హస్తం గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను, ఎంపీ అభ్యర్థిగా వైయస్ షర్మిలారెడ్డిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ గున్నంపాటి రమణ, రాజశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు


NAME CHANGE

I, T Kareem Basha s/o T Akram Basha R/o 11-3, Nehru Street, piler, 517214, Annamayya district, A.P. have changing my wife's name in my passport as per her education certificates KARAMALA ABEKAOSAR for all future purposes.

## గర్భిణి మహిళపై వైకాపా నాయకుల దాడి

**ప్రచారంలో ప్రశ్నించినందుకు దౌర్జన్యం**

**బాధితురాలని మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు**

**ఎన్నికల అధికారి కి ఫిర్యాదు**



అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ : తంబళ్లపల్లి నియోజకవర్గంలో గర్భవతి పై వైసిపి నాయకులు దాడి చేసిన సంఘటన కలకలం రేపుతుంది. వైసిపి నాయకులు ప్రచారం చేస్తున్న సమయంలో ఏం చేశారని ప్రచారానికి వచ్చారనీ,వైసిపి ప్రచారాన్ని అడ్డుకున్న గర్భిణీ మహిళపై వైసిపి నాయకుల దాడి దాడి చేయడం, సాక్షాత్తు ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి సమక్షంలోనే దాడి జరగడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.దాడిలో గాయపడిన బాధితురాలని మదనపల్లి జిల్లా ఆస్పత్రికి 108 సిబ్బంది తరలించారు. ఈ సంఘటనపై బాధితులు ఎన్నికల రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేశారు. వేపురికోట గ్రామం, కుటాగోళ్ళపల్లెకు చెందిన కుటాగోళ్ళ మల్లికార్జున భార్య 8 నెలల గర్భిణీ అయిన కళ్యాణి(28) పై వైసిపి నాయకులు దాడిచేశారనీ , ప్రచారంలో ప్రశ్నించినందుకే దాడి జరిగిందని,భార్యపై దాడిని అడ్డుకున్న భర్త మల్లికార్జున పైన దాడి దాడి చేయడంతో గ్రామములో ఉధృతి వాతావరణం నెలకొంది. ప్రచారంలో సమస్యలపై ప్రశ్నించినందుకు దాడి చేయడం ఏమిటని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## జగన్ సొంత జిల్లాలోనే

### శాంతి భద్రతలు అధ్వాన్నంగా ఉన్నాయి

మొదటిపేజీ తరువాయి



ఆర్టికల్ 370 రద్దు చేయడం మోదీ పాలనలోనే జరిగిందన్నారు. ఈ సారీ ఎ.పి.లో కూటమి అసెంబ్లీ, లోక్‌సభ అభ్యర్తులను భారీ మెజారిటీ గెలిపించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కారు వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. వై.సి.పి.నాయకుడు అంబటి క్రిష్ణారెడ్డి పార్టీకు గుడ్‌బై చెప్పి రాజ్‌నాథ్ సింగ్ సమక్షంలో బి.జె.పి.లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రానికి ఏమీ మేలు చేయలేదని, రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడని దుయ్యబట్టారు. రైతులకు ఇవ్వాల్సిన ఇన్సూరెన్స్ , పంట భీమా సొమ్మును దోచుకున్నాడని తెలిపారు. రాష్ట్రంలో నిత్యావసర వస్తువుల ధరలు పెంచి పేదల నడ్డివిరిచారని చెప్పారు. వై.సి.పి. పార్టీ కోసం ఎంతగానో శ్రమించానని కానీ నిజాయితీ పరులకు పార్టీలో స్థానంలేక పార్టీ వీడానని చెప్పారు. జమ్మలమడుగు ప్రస్తుత ఎం.ఎల్.ఎ. సుధీర్ రెడ్డి ఇసుక మాఫియాను అడ్డం పెట్టుకొని కోట్ల ప్రజాధనాన్ని దోచుకున్నాడని ఆయన అన్నారు. ఈ సమావేశంలో ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తే మహిళలకు ఉచిత బస్సుప్రయాణం, మహిళాశక్తి పథకం క్రింద 18 సం?లు నిండిన మహిళలకు ప్రతి నెల రూ? 1500, నిరుద్యోగులకు నెలకు రూ? 3000 నిరుద్యోగభృతి, మూడు ఉచిత గ్యాస్ సిలెండర్లు, వృద్ధులకు రూ. 4000 పెన్షన్, వికలాంగులకు రూ. 6000 ఇస్తామన్నారు. నిత్యావసర వస్తువలు ధరలు తగ్గిస్తామన్నారు. మీ ఓటుతో ఈ రాక్షస పాలనను తరిమికొట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. హైవే రోడ్ల నిర్మాణం, స్టీటు ప్లాంటు ఏర్పాటు, పేదలకు పక్కా గృహాలు నిర్మిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.జె.పి. జిల్లా అధ్యక్షుడు శశిభూషణ్ రెడ్డి, జనసేన జిల్లా అధ్యక్షుడు సుంకర శ్రీనివాసులు, కమలాపురం పుత్తా కాలేజి కరస్పాండెంట్ రాజగోపాల్ రెడ్డి తదితరులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# టిడిపికి అండగా క్షత్రియులు

మొదటిపేజీ తరువాయి





గెలుపులో క్షత్రియుల పాత్ర కూడా కీలకంగా మారింది. తమ సామాజిక వర్గ నేతకు టికెట్ రాకపోయినా, ఆయన సారథ్యంలో టిడిపి గెలుపుకు ప్రతి ఒక్కరు పనిచేసేలా పక్కా ప్రణాళి కలతో ఏకం చేస్తూ టిడిపి గెలుపుకు బాటలు వేస్తున్నారు. గత కొద్ది రోజుల నుండి వర్గ విభేదాలతో కొట్టుమిట్టాడుతున్న టిడిపిలో పోలింగ్ దగ్గర పడే సమయానికి అందర్నీ ఏకతాటిపైకి తేవడంలో జిల్లా అధ్యక్షులు సఫలీకృతమయ్యారు. అలాగే వైసిపిలో ఉన్న క్షత్రియలను కూడా టిడిపిలోకి రప్పించేందుకు, వారికి మంచి అవకాశాలు కల్పించేందుకు భరోసా ఇస్తూ వారిని కూడా టిడిపికి పని చేసేలా చేయడంలో చేసిన కృషి ఫలించింది అని చెప్పాలి. ఒకవైపు టిడిపిలోని క్షత్రియులు, జనసేనలోని క్షత్రియులు, వైసీపీలోని క్షత్రియులు ఈసారి ఎన్నికల్లో మూకుమ్మడిగా టిడిపికి క్షత్రియ ఓట్లు వేయాలని కలిసికట్టుగా నడుస్తుండడంతో రాజంపేట ఎన్నికల గెలుపోటముల లో రాజుల రాజసం కనిపించే అవ కాశం మెండుగా కనిపిస్తుంది.

**ప్రచారానికి బ్రహ్మరథం**

రాజంపేట శివారులో క్షత్రియులకు అడ్డాగా మారిన గ్రామాలలో ఆదివారం టిడిపి ప్రచారాన్ని క్షత్రియులు ఘనంగా స్వాగతం పలుకుతూ టిడిపికి మద్దతుగా నిలుస్తామని రాజంపేట అభ్యర్థికి హామీ ఆదివారం రాజంపేట తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం రాజంపేట రూరల్, ములక్కాయ పల్లి, పెద్దకారంపల్లి గ్రామ పంచాయతీలలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో ఇంటి ఇంటికి ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. ఈ కార్యక్రమంలో అన్న మయ్య టిడిపి జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు, జనసేన పార్టీ రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త యల్లటూరి శ్రీనివాస్ రాజు, తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకుడు పోలి సుబ్బారెడ్డి, కొండూరు శరత్ కుమార్ రాజు ,తెలుగు మహిళ పార్లమెంటు అధ్యక్షురాలు అనసూయమ్మ, పెద్ద కారంపల్లి టిడిపి ఇన్చార్జి రమణ రాజు, రాజంపేట రూరల్ మండల పార్టీ అధ్యక్షుడు గన్నే సుబ్బ నరసయ్య ,అద్దేపల్లి ప్రతాప్ రాజు ,సమ్మెట శివ ప్రసాద్ ,బిజెపి నాయకులు పోతుగుంట రమేష్ నాయుడు ,వినోద్ వర్మ ,సమ్మెట నరేంద్ర రాజు ,మరియు టిడిపి - జనసేన-బిజెపి పార్టీల నాయకులు కార్యకర్త లు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

**అన్ని వర్గాలలో టిడిపికే అనుకూలం**

అన్ని వర్గాలు టిడిపికే అనుకూలంగా ముందుకు కదులుతున్నారని, ముఖ్యంగా ఈసారి ఎన్నికల్లో క్షత్రియులు ముకుమ్మడిగా టిడిపికి మద్దతు ఇచ్చేందుకు కలిసి రావడం చాలా సంతోషంగా ఉందని, విభేదాలు వీడి పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని, టిడిపి గెలిస్తే భవిష్యత్తు బాగుంటుందని, ఇప్పటికే అన్ని వర్గాలలోను టిడిపి పైన వెల్లువెత్తుతున్న అభిమానం చూస్తుంటే రాజంపేటలో టిడిపి జెండా ఎగడం ఖాయమని, రాజంపేటకు న్యాయం జరగాలన్న, ప్రజలకు మంచి జరగాలన్న అది టిడిపి తోనే సాధ్యమని, కావున ప్రతి కుటుంబ సభ్యుడు విభేదాలను పక్కనపెట్టి టీడీపీ అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలని, యువత , పేద మధ్యతరగతి కుటుంబాలు బాగుపడాలంటే టిడిపి రావాలని పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్ రాజు తెలియజేశారు. రాజకీయాలలో నిజాయితీ నిబద్ధత చాలా అవసరమని, అలాంటి నాయకులు కేవలం టిడిపి పార్టీలోనే కనిపిస్తారని, కాబట్టి టిడిపిని గెలిపించుకుంటే చిత్తశుద్ధితో పనిచేసే నాయకులు ప్రజలకు సేవలు అందిస్తారని ఆయన తెలియజేశారు.

## మదనపల్లెలో 72.25 శాతం పోలైన పోస్టల్ బ్యాలెట్ ఓట్లు

**ఎన్నికల రిటర్నింగ్ అధికారి హరిప్రసాద్**



మదనపల్లె మేజర్ న్యూస్ : మదనపల్లె బీటీ కళాశాలలో ఆదివారం జరిగిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సాయంత్రానికి 72.25% పూర్తయిందని ఆర్ఓ హరిప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి మీడియాతో మాట్లాడుతూ.. మదనపల్లెలో ఎన్నికల విధుల్లో ఉన్న 2750 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటును వేయడానికి బీటీ కళాశాలలోని పోలింగ్ కేంద్రాలకు ఆదివారం ఉదయం ఆరున్నర గంటలకే చేరుకున్నారన్నారు. వీటి కళాశాలలో మొత్తం 10 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశా మన్నారు. ఈ పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ స్టేషన్ వారీగా ఉద్యోగులు తమ పోస్టల్ బ్యాలెట్ లను తీసుకెళ్లి పోలింగ్ కేంద్రాలలో వేయడం జరిగిందని తెలియరు. మొత్తం 2750 మంది ఓట్లు ఉండగా 10పోలింగ్ కేంద్రాలలో సాయంత్రం సమయం ముగిసేసరికి మొత్తం 1906పోస్టల్ బ్యాలెట్ ఓట్లను మొదటి రోజు ఉద్యోగులు వేశారన్నారు. ఇంకా 8వ తేదీ వరకు ఓట్లు వేయవచ్చు అని ఆర్ఓ తెలిపారు. 100% పోస్టల్ బ్యాలెట్ల ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవడం జరుగుతుందని తెలిపారు.

## పోస్టల్ బ్యాలెట్‌లో కూటమిదే జోరు

మొదటిపేజీ తరువాయి

మండలాల నుండి స్వయంగా వాహనాలను ఏర్పాటు చేసి ఓటర్లను తరలించి ఓట్లు వేయించుకున్నట్లు సమాచారం. మొత్తానికి పోస్టల్ బ్యాలెట్ లో కూటమికే మెజార్టీ వచ్చే అవకాశాలు ఉన్నాయని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

**వసతులపై తీవ్ర నిరసన**

రైల్వే కోడూరు నియోజకవర్గ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వేసేందుకు వచ్చిన ఉద్యోగస్తులకు చుక్కలు కనిపించాయి. తీవ్ర ఎండ వేడికి తోడు ఎటువంటి ఏర్పాట్లు లేకపోవడం, భారీగా ఓటర్లు ఉండడం, ఎటువంటి సదుపాయాలు కల్పించకపోవడంతో మెజార్టీ ఉద్యోగస్తులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఉదయం నుండి ఓటు వేసేందుకు క్యూ లైన్ లో నిలబడి ఓటు వేసే సమయం సాయంత్రం కావడంతో బతుకు జీవుడా అంటూ ఉద్యోగులు ఓటు వేసి తిరుగు ప్రయాణమయ్యారు. మొత్తానికి పోస్టల్ బ్యాలెట్ ఓట్లతో ఎన్నికల సమర పోలింగ్ కు తెరలేసింది.

## 6న పోస్టల్ బ్యాలెట్‌ను సద్వినియోగం చేసుకోండి

మొదటిపేజీ తరువాయి

బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ వివరాలు 124 - బద్వేలు (ఎస్.సి.) : జెడ్పి బాలుర ఉన్నత పాఠశాల, బద్వేలు. 126 - కడప : మున్సిపల్ హైస్కూల్, గాంధీ నగర్, కడప.129 - పులివెందుల ప్రభుత్వ ఉన్నత పాఠశాల, అహోబిలపురం, పులివెందుల. 130 - కమలా పురం : బి.ఎస్.ఎస్.ఎస్. జెడ్పి బాలికల ఉన్నత పాఠశాలల, కమలాపురం. 131- జమ్మలమడుగు : ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల, జమ్మల మడుగు.132 - ప్రొద్దుటూరు : అన్ని బీసెంట్ మున్సిపల్ (ఏబీఎం) హై స్కూల్, టి.బి. రోడ్, ప్రొద్దుటూరు. 133 - మైదుకూరు : జెడ్పి బాలుర ఉన్నత పాఠశాల, మైదుకూరు.ఇతర జిల్లాల్లోని వారికి జిల్లా ఫెసిలిటేషన్ కేంద్రం, మున్సిపల్ కార్పొరేషన్ బాలికల ఉన్నత పాఠశాల, జయనగర్ కాలనీ, కడప.85 ఏళ్ళు పైబడిన ఓటర్లు, మంచానికి పరిమితమైన వికలాంగులు, కోవిడ్ ఎఫెక్టెడ్ ఓటర్లకు ఈ నెల 6, 7వ తేదీల్లో ప్రత్యేక పోలింగ్ సిబ్బంది ద్వారా.. ఇంటివద్దనే హెూం ఓటింగ్ సదుపాయాన్ని కల్పించడం జరుగుతోందన్నారు. హెూమ్ ఓటింగ్ ప్రక్రియలో పొలిటికల్ పార్టీల ఏజెంట్లు కూడా పాల్గొనాలని.. జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న షాజహాన్ బాషా

## పెరుగుతున్న అన్నివర్గాల మద్ధతు

## కూటమి విజయం ఏకపక్షమేనంటున్న తెదేపా శ్రేణులు



మదనపల్లె,మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా, మదన పల్లి నియోజకవర్గం ఉమ్మడి పార్టీల అభ్యర్థి షాజ హాన్ బాషా ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఆయన ప్రచారా నికి అన్నివర్గాల నుండి మద్ధతు లభిస్తోంది. ఇందులో భాగంగా ఆదివారం రెడ్డప్ప నాయుడు కాలనీలో పార్టీ నాయకులకు కలిసి ముమ్మర ప్రచారం నిర్వహించారు. మాజీ కౌన్సిలర్ బాబ్జి,సురేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రచారానికి తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు, టిడిపి సీనియర్ నాయకులు రాటకొండ బాబు రెడ్డి, జనసేన నాయకులు గంగారపు రాందాస్ చౌదరి, జంగాల శివరాం రాయల్, బిపిఎల్ విజయ్ కుమార్, రామ కృష్ణ ఆచారి, ఓం ప్రకాష్,రేగడి ప్రసాద్ కుమార్, సహదేవ నాయుడు, ముంబై దుర్గా హాజరయ్యారు. ఈ సందర్భంగా షాజహాన్ బాషా మాట్లాడుతూ నియోజక వర్గంలో తాము నిర్వహిస్తున్న ప్రచారానికి ప్రజల స్వచ్ఛం దంగా తరలి వస్తున్నారన్నారు. వైసిపి పాలన పట్ల ప్రజలు పూర్తి వ్యతిరేకతతో ఉన్నారన్నారు. ఆ పార్టీని ఇంటికి సాగ నంపడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. అనంతరం తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు మాట్లా డుతూ రైతులు, చేనేత కార్మికులు, ఆటో కార్మికులు, లారీ అసోసియేషన్, సీనియర్ సిటిజన్లు, మహిళలు షాజహాన్ బాషా,నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డిలకు బ్రహ్మరథం పడు తున్నా రన్నారు.గతంలో ఎమ్మెల్యేగా షాజహాన్ బాషా నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. అటు కిరణ్‌కుమార్ రెడ్డి, ఇటు షాజహాన్ బాషా పాలనలో మంచి అనుభవం ఉన్న నాయకులు అన్నారు. 13 జరిగే ఎన్నికల్లో ఒక ఓటును కమలం గుర్తుపై,మరో ఓటును సైకిల్ గుర్తుపై వేసి ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపిం చాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూటమి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల గెలుపు లాంఛనమే

## ఉమ్మడి పార్టీల నాయకుల స్పష్టం



మదనపల్లె,మేజర్ న్యూస్ : మార్చి 13 జరిగే ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయం లాంఛనమేనని ఎన్డీఏ నేతలు పేర్కొన్నారు. శనివారం రాత్రి మదనపల్లె మండలం, రామిరెడ్డిగారిపల్లెలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి కూటమి నేతలు రాటకొండ బాబు రెడ్డి, గంగారపు రాందాస్ చౌదరి, జంగాల శివరాం రాయల్ సహా ఇతర ముఖ్య నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ప్రజా సంక్షే మం, అభివృద్ధి ఎన్డీఏ ప్రభుత్వం తోనే సాధ్యమన్నారు. అనేక సంక్షేమ పథకా లను ప్రవేశపెట్టి ప్రజలకు మేలు చేసిన ఘనత ప్రధాని నరేంద్రమోదీ,టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని కొనియాడారు.మరోసారి ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజలకు మరింత మేలు జరుగుతుందని వెల్లడించారు. కూటమి అభ్యర్థులను అత్య ధిక మెజార్టీతో గెలిపించాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. రాజం పేట ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి,మదనపల్లె ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషాలను భారీ మెజార్టీతో గెలిపిం చాలని విజ్ఞప్తి చేశారు. కూటమి అభ్యర్థుల విజయానికి నాయకులు, కార్య కర్తలు, ప్రజలు కృషి చేయాలంటూ ఇంటింటికీ తిరిగి ఎన్నికల కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయ కులు రామిరెడ్డిగారిపల్లె రమణా౦ండ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, కృష్ణప్ప, ఉమాపతి, పచ్చిపాల వసంత కుమార్, వెంకట రమణారెడ్డి, చంద్రారెడ్డి, బాల మురళీ, హరికృష్ణ, బొజ్జప్ప, చెంద్రాయుడు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# టీడీపీ విజయం కోసం ఐటి నిపుణుల ర్యాలీ



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ అంటూ మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చి ఈ ఐదేళ్ళు ఒక్క పరిశ్రమగానీ, ఏ ఒక్క సాంకే తికరంగానికి సంబంధించిన కంపెనీ గానీ తీసుకుని రాకుండా రాష్ట్రంలోని యువతను నిరుద్యోగుల్ని చేయడమే కాకుండా మట్కా, గుట్కా, గంజాయికి బానిసలుగా చేసి యువత భవితను నాశనం చేసిన వైఎస్. జగన్మోహన్ రెడ్డి దుష్టప్రభుత్వాన్ని గద్దె దింప డానికి నియోజకవర్గ యువత రంగం, తెలుగుదేశంపార్టీ యువనాయకులు మెట్టుపల్లె అమల్ రెడ్డి నాయ కత్వంలో ఆదివారం సాయంత్రం బెంగుళూరు టిడిపి ఫోరమ్,తెలుగు ప్రొఫెష నల్ వింగ్, ఐటి నిపుణులు, నిరుద్యోగ యువత నియోజకవర్గంలో ర్యాలీ నిర్వహించి జాబు రావాలంటే, బాబు రావాలని, ఐటి రంగం అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశంపార్టీని గెలిపించాలని, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలంటే నారా చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రి గా గెలిపించా లని" నినాదాలు చేస్తూ ప్రొద్దుటూరు అసెంబ్లీ నియోజకవర్గం నుండి తెలుగు దేశం పార్టీ అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డిని, కడప పార్ల మెంట్ నియోజక వర్గం నుండి తెలుగుదేశంపార్టీ అభ్యర్థి చదిపిరాళ్ళ భూపేష్ సుబ్బరామిరెడ్డి సైకిల్ గుర్తు పై ప్రజలందరూ ఓట్లు వేసి, వేయించి గెలిపిం చవలసిందిగా కోరిన ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ, జనసేన, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోడూరులో త్రిమూర్తులు ఏకమైన వేళ టిడిపికి విజయం అవకాశాలు మెండు



చిట్వేలి మేజర్ న్యూస్ అన్న మయ్య జిల్లా చిట్వేలు మండలం కోడూరు లోశాసనసభ నియోజక వర్గానికి ఉమ్మడి అభ్యర్థి గా శ్రీధర్ పోటీ చేస్తున్నారు గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికులుగా పోరాడుతూ విజయం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నాడు కార్యకర్తలకు తోడుగా రాష్ట్ర రాజకీయాలలోనే అపార అనుభవం కలిగిన బత్యాల చెంగలరాయుడు తెలుగుదేశం పార్టీ గత 15 సంవత్సరాల నుండి బుజస్కాంతాలపై వేసుకొని కార్యకర్తలను గౌరవాన్ని కాపాడుకుంటూ వచ్చిన విశ్వనాథ నాయుడు పేద ప్రజలు అంటే ప్రాణం కష్టాలలో ఉన్న వారికి సహాయం చేయడం ఆయన నైజం ఇటీవల రాజ కీయాలలో వచ్చి తెలుగు దేశం పార్టీ ఇన్చార్జిగా కోడూరు తీసుకుని జనసేన అభ్యర్థి గెలుపు కోసం అహర్నిశల కృషి చేస్తున్నాడు నిజంగా వైఎస్ఆర్సిపి జైత్రయాత్రకు బ్రేక్ పడు తుందా అని ప్రతి కార్యకర్తలు చర్చల మొదలైనాయి పెనగలూరులో సుడిగాలి పర్యటన పూర్తి చేసుకొని రూపానంద రెడ్డి చంగల్ రాయుడు చిట్వేలి మండలంలో కెఎస్ అగ్రహారం గ్రామంలో ఇరువురు పర్యటిస్తూ సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ మమ్మల్ని నమ్మండి అభివృద్ధి పరుస్తాం కోడూరిని అభివృద్ధి పరు స్తాం వారు ప్రజలకు వివరిస్తున్నారు ఒకరు రాజకీయా లలో అపార అనుభవం మరొకరు సేవా దృక్పథం కలిగి కలిగిన గొప్ప వ్యక్తి అభ్యర్థి గెలుపు కోసం ఆ విధంగా ప్రయత్నం చేస్తుంటే గెలుపు కచ్చితంగా సాధ్యమవుతుంది అని ప్రజలు చర్చించుకుం టున్నారు రాష్ట్ర సాంస్కృతిక మండల అధ్యక్షుడు పంతగాని నరసింహ ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా ఉమ్మడి అభ్యర్థైన శ్రీధర్ గెలుపు కోసం ప్రయత్నం చేయా లని గెలిపించి పవన్ కళ్యాణ్ కు చంద్రబాబుకు గిఫ్టుగా ఇవ్వాలని ఆయన కోరారుఈ కార్యక్రమంలో ముక్క రూపనంద రెడ్డి పెద్ద కోడలు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువత ఉపాధ్యక్షులు కేకే చౌదరి, రాజు కుంట సర్పంచ్ గుత్తి నరసింహ, ఎంపీటీసీ నాగార్జున, కాకర్ల నాగార్జున ,వైఎస్ అగ్రహారం మాజీ సర్పంచ్ పెంచల్ రెడ్డి, చిన్న, చిట్వేలు జనసేన నాయకులు నరసింహ, సుధీర్ రెడ్డి పాల్గొన్నారు

# రైల్వేకోడూరులో వైసిపికి తిరుగులేదు

## ఎంపీ మిథున్ రెడ్డి



ఓబులవారిపల్లి, మేజర్ న్యూస్ రైల్వే కోడూరు నియోజక వర్గ వైయస్ జగన్మోహన్ రెడ్డికి మరో పులివెందుల లాంటిదని, అలాంటి నియోజకవర్గంలో వైసిపి గెలుపుకి డోకా లేదని, ఇక్కడి ప్రజ లకు వైసిపి ఎల్లవేళలా అండగా ఉంటుందని ఎంపీ మిథున్ రెడ్డి తెలియజేశారు. ఆదివారం సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి మరియు రైల్వే కోడూరు ఎమ్మెల్యే అభ్యర్థి కొరముట్ల శ్రీనివాసులు కలసి మండల పరిధిలోని మంగపేట గ్రామపంచాయతీ నందు నిర్వహించిన రోడ్ షోలో వందలాదిగా కార్యకర్తలు నాయకులు కదలి వచ్చి భారీ క్రేన్ల సహాయం తో భారీ గజమాలతో స్వాగతం పలకడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి గా మిథున్ రెడ్డిని ఎమ్మెల్యే అభ్యర్థిగా కొరముట్ల శ్రీనివాసులను భారీ మెజారి టీతో గెలిపించ వలసిందిగా ప్రార్థించారు. దారి పొడవునా ఐదు సంవత్సరా లలో జరిగిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ రోడ్డు షో సాగిం దని తెలియజేశారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరోసారి ముఖ్యమం త్రిగా జగన్మోహన్ రెడ్డి పీఠం ఎక్కితేనే సంక్షేమ పథకాలు సాధ్యమని తెలపాకు. కార్యక్రమంలో మండల కన్వీనర్ సాయి కిషోర్ రెడ్డి, గుత్తి రెడ్డి హరినాథ్ రెడ్డి, చిత్తూరు జిల్లా జెసిఎస్ కోఆర్డినేటర్ తల్లెం భరత్ కుమార్ రెడ్డి, సర్పంచ్ సుధాకర్, ఉప సర్పంచ్ కౌలూరు మధుసూదన్ రెడ్డి, గజ్జల శ్రీని వాసులు రెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, రమణారెడ్డి, సుబ్రహ్మణ్యం రెడ్డి, వైఎస్ ఆర్సిపి నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొనడం జరిగింది.

# జగన్ తిరిగి ముఖ్యమంత్రి కావాలి



చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం చిట్వేలలో భారీ జన సందోహం మధ్య ఎంపీ మిథున్ రెడ్డి ఎమ్మెల్యే కొరముట్ల శ్రీని వాసులు చిట్వేలి జెండా మాన్ నుంచి ర్యాలీగా బయలుదేరి కొత్త బస్టాండ్ వరకు వెళ్లడం జరిగింది ఎంపీ మిథున్ రెడ్డి మాట్లాడుతూ అపార బహి రథుడు ప్రజల ఆపద్బాంధవుడు ప్రజా సమస్యల పట్ల అలుపెరగని పోరాట యోధుడు ప్రజల కోసం ప్రజా సంక్షేమం కోసం ఆలో చించే నిరంతర కృషి వాల్లుడు తిరిగి ముఖ్యమంత్రిగా జగన్ ప్రమాణ స్వీకా రం చేయాలి లేకపోతే ప్రజా సంక్షేమ కార్యక్రమాలు పూర్తిగా నిలిచిపోతాయని నమ్మిన వారి కోసం ఎంతవరకైనా వెళ్లగల వ్యక్తి జగన్ మాత్రమేనని ఆయన అన్నారు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ మాటల ప్రభుత్వం మాది కాదని చేతల ప్రభుత్వం అని మీకు మంచి జరిగి ఉంటే మమ్మల్ని ఆశీర్వదించండి గత 60 సంవత్సరాల నుండి ఎప్పుడు ఎక్కడ ఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ కార్య క్రమాల ప్రవేశపెట్టి ప్రతి వ్యక్తికి అర్హత ఉన్న వారికి అందరికీ కూడా సంక్షేమ పథకాలు అందించిన ఘనత ప్రభుత్వాలేదని మేము పని చేసాము మమ్మల్ని ఆశీర్వదించండి అడిగే హక్కు కేవలం వైఎస్ఆర్సిపి ప్రభుత్వానికి మాత్రమే ఉందని చెప్పారు కార్యక్రమంలో వైఎస్ ఆర్సిపి మండల కన్వీనర్ చెవుల శ్రీనివాసరెడ్డి వైఎస్ఆర్సిపి సీనియర్ నాయ కులు ఎల్వి మోహన్ రెడ్డి కోడూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సీని యర్ నాయకులు పాటూరి శ్రీనివాసరెడ్డి పుల్లంపేట వైసిపి నాయకులు బాబుల్ రెడ్డిమలిశెట్టి వెంకటరమణ వేద వ్యాస్ లింగం లక్ష్మికర్ చిట్వేలు ఉపసర్పంచ్ ఉమామహేశ్వర్ రెడ్డి రాజు కుంటసచివాలయ కనక రాజా పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ పథకాలు ప్రజలు పొందాలంటే టిడిపిని ఆదరించాలి



ప్రొద్దుటూరు,మేజర్‌న్యూస్: సూపర్ సిక్స్ పథకాలు పొందాలంటే ప్రజలు రానున్న సార్వత్రిక ఎన్నికలలో టిడిపిని ఆదరించాలని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి, కడప పార్లమెంట్ అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్ రెడ్డి అన్నారు. ఆదివారం వారు మండలంలోని కొత్తపల్లె పంచాయితీ అమృతానగర్ నందు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి మేనిఫెస్టో మహిళలకు, రైతులకు, యువతకు సంక్షేమం అందిస్తుందని వివరించారు. ప్రజలు గమనించి రానున్న సార్వత్రిక ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే, ఎంపీ కూటమి అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మల్లెల లింగారెడ్డి కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి మాజీ ఎంపిపి నంద్యాల రాఘవరెడ్డి మండల కన్వీనర్ బోడేల బాబుల రెడ్డి బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి తెదేపా కడప పార్లమెంట్ సెక్రెటరీ సిద్దారెడ్డి నాగమునిరెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ వియస్ ముక్తియార్, స్థానిక నాయకులు ఎంపిటిసి సౌభాగ్యమ్మ ఖదీర్ ప్రభావతి రామాయణం శ్రీనివాసులు ఆటో శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## విలేకరులపై దాడులు



మదనపల్లె, మేజర్ న్యూస్: నారా చంద్రబాబు నాయుడు అంగళ్లు కూడలి వద్ద జరు గుతున్న సభను కవరేజ్ చేయ డానికి వెళ్ళిన మీడియా ప్రతి నిధులపై కానిస్టేబుల్ హరిబాబు నాయక్ దాడికి పాల్పడ్డారు. మీడియా వారిపై దురుసుగా ప్రవర్తించి వారి యొక్క స్వేచ్ఛను హరిచేందుకే దాడి చేశారని పోలీసువారు తమ విధులను కర్తవ్యంగా నిర్వహించకుండా అధికార పార్టీకి చెందిన వ్యక్తులుగా వ్యవహరిస్తుండడంపై మండిపడుతున్న మీడియా ప్రతినిధులు. హరిబాబు లాంటి కానిస్టేబుల్ లాంటి వారి వల్లనే రాష్ట్రవ్యాప్తంగా పోలీసు వ్యవస్థకు మచ్చతెస్తున్న చీడపురుగులుగా మారుతున్నాయన్నారు. పోలీస్ కానిస్టేబుల్ దాడిలో మీడియా వారి మొబైల్స్ లాక్కొని నేలకు కొట్టడంతో ధ్వంసం చేయడం అమానుషమన్నారు. ఇలాంటి పోలీసులపై తక్షణం చర్యలు తీసుకొని పోలీసు వ్యవస్థను కాపాడాల్సిందిగా మీడియా ప్రతినిధుల డిమాండ్ చేశారు.

## కూటమి విజయం ప్రజా విజయం

### పెనగలూరు మండలంలో జోరుగా కూటమి ప్రచారం



పెనగలూరు,మేజర్ న్యూస్ : పెనగలూరు మండల పరిధిలోని పాత సింగనమల గ్రామపంచాయతీ, కొత్త సింగనమల గ్రామాలలో తేదేపా సీనియర్ నాయకులు యానాదయ్య సుబ్బరాయుడు శివ మహేంద్ర ఆధ్వర్యంలో భారీగా బాణసంచా పేలుస్తూ గ్రామంలోని ప్రజలు మహిళలు మంగళహారతులు పూలమాలలతో కూటమి అభ్యర్థులు ముఖ్య నాయకులు రైల్వే కోడూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపనంద రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల్ రాయుడు, బిజెపి పార్టీ నాగోతు రమేష్ నాయుడు, టిడిపి రాష్ట్ర సాంస్కృతిక అధ్యక్షులు నరసింహ ప్రసాద్, జనసేన పార్టీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి అరవ శ్రీధర్‌లను ఘనంగా స్వాగతించారు. ఈ సందర్భంగా టిడిపి ఇంచార్జ్ ముక్కారూపానంద రెడ్డి మాట్లాడుతూ. నియోజకవర్గ ప్రజలు కష్టాలను వైసీపీ అరాచక పాలన నుండి బయటపడే మార్గం తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిగా చేసుకోవడమే లక్ష్యంగా, రాష్ట్ర ప్రజలు అభివృద్ధి వైపు చూసి వారి యొక్క అమూల్యమైన ఓటును వేసి గెలిపించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అన్నమ య్యు జిల్లా అధికార ప్రతినిధి కొత్త బాల, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు ఎర్రం శెట్టి హరి బాబు, జనసేన యువనాయకుడు గొబ్బూరి హరి, తెలుగు రాష్ట్ర యువత కార్యదర్శి నాగినేని రాంప్రసాద్ నాయుడు ,వాణిజ్య విభాగం కోళ్ల మురళి, నియోజకవర్గం కార్యనిర్వాహన తాటి బోయిన ధనయ్య, తెలుగు యువత కార్యదర్శి పుచ్చకాయల రవికుమార్, కోనేరు శివ తదితర ముఖ్య నాయకులు కార్యకర్తలు గ్రామంలోని ప్రజలు పాల్గొనడం జరిగినది.

# జయచంద్రారెడ్డి విజయం ఖాయం

మొదటిపేజీ తరువాయి

సూపర్ సిక్స్ పథకాలు మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం, పది లక్షల వరకు సున్నా వడ్డీతో రుణాలు, ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు తో పాటు 4000 పెన్షన్, వికలాంగులకు 6000 పెన్షన్, రైతుకు పంట పెట్టుబడి ఏడాదికి 20,000, బీసీలకు రక్షణ చట్టంతోపాటు 50 ఏళ్లకే పెన్షన్, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ కార్పొరేషన్లు కొనసాగించి తద్వారా ఆ వర్గాలను అన్ని విధాల ఆదుకుంటామని హామీ మైనార్టీలకు దుల్హాన్ పథకం తో పాటు రంజాన్ తోఫా, మసీదులకు మరమ్మత్తులకు నిధులు, మౌజన్, ఇమామ్ లకు వేతనాలు, హౌస్ నిర్మాణం, మక్కా యాత్రకు లక్ష రూపాయలు ఆర్థిక సాయం కొనసాగిస్తామన్నారు. ఎన్డీఏ అధికారంలోకి వచ్చిన వెంటనే పోలవరం ప్రాజెక్టు తోబాటు హంద్రీ నీవా పూర్తి చేసి రాయలసీమ లోని ప్రతి ఎకరాకు సాగు నీరు అందిస్తామని ధీమాగా చెప్పారు. రాష్ట్రంలో ఇసుక వెయ్యి రూపాయలకే అందించి వైకాపా ప్రభుత్వం కబ్జా చేసిన మైనింగ్ క్వారీలను స్వాధీనం చేసుకొని కార్మికులకు అప్పగించి వారి ఆర్థిక పురోభివృద్ధికి సహకరిస్తామన్నారు. ప్రభుత్వ ఆదాయం పెంచి పేదలకు పంచి పెడతామన్నారు.నేడు వైకాపా నవరత్నాలు ఒక్కొక్క రత్నం అభాసు పాలై రాలిపోతున్నాయని రాష్ట్రంలో జగన్ పాలనపై ప్రజలు విసిగిపోయారని రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమికి ప్రజలు బ్రహ్మరథం పట్టడం ఖాయమన్నారు. తంబళ్లపల్లెలో దాసరపల్లి జయచంద్రారెడ్డి కోరిక మేరకు హంద్రీనీవా నీటిని అందిస్తామని నియోజకవర్గంలో పరిశ్రమలతో పాటు, వ్యాపార పంటల కనుగుణంగా పరిశ్రమలు, పంటల ఎగుమతికి సహకరించడంతోపాటు నిరుద్యోగ సమస్య నిర్మూలనకు కృషి చేస్తానని ఆశేష జనవాహిని చప్పట్ల మధ్య ప్రకటించారు. రాజంపేట అన్ని విధాల అభివృద్ధి చెందడానికి బిజెపి అభ్యర్థి కార్యసాధకుడు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డినీ గెలిపిస్తే కేంద్ర ప్రభుత్వ సహాయంతో రాజంపేట పార్లమెంటు పరిధిలోని అన్ని నియోజకవర్గాలు అభివృద్ధి వైపు నడుస్తాయని ప్రజలు అరాచక వైకాపా పాలనను తరిమి కొట్టి ఎన్డీఏ అభ్యర్థులు జయ చంద్ర రెడ్డి, కిరణ్ కుమార్





రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్ డి ఏ వచ్చిన వెంటనే వైకాపా నాయకుల మక్కెలిరగదీస్తాలి. నాడు న్యాయబద్ధంగా ప్రాజెక్టు పరిశీలనకు వస్తే నాపై దాడి చేస్తారా అమాయకులైన మా కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తారా ఎన్డీఏ అధికారంలోకి వచ్చిన వెంటనే వైకాపా అరాచక శక్తుల మధ్య మక్కెలిరగదీసి రెండింతలు వడ్డీతో సహా చెల్లిస్తానని చంద్రబాబు నాయుడు పెద్దిరెడ్డి కుటుంబాన్ని పరోక్షంగా హెచ్చరించారు. మీ అరాచక పాలనకు అంతిమ రోజులు దగ్గరపడ్డాయని ప్రశాంతమైన తంబళ్లపల్లి నియోజకవర్గాన్ని రావణ కాష్టంగా మార్చి దౌర్జన్యాలు, అరాచకాలు, అక్రమ కేసులతో ప్రతిపక్షాలను, ప్రజలను భయభ్రాంతులకు గురుచేసిన ప్రతి ఒక్కరికి భవిష్యత్తులో శాస్తి తప్పదని జ్యోష్యం చెప్పారు. తంబళ్లపల్లె నియోజకవర్గంలో జయచంద్రారెడ్డిని, ఎంపీ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపిస్తారా అని బహిరంగంగా చంద్రబాబు ప్రజలను కోరగా ప్రజలు పెద్ద ఎత్తున మద్దతు తెలుపుతూ హర్షధ్వానాలు చేశారు.


**Format C-1**

*(For Candidate to publish in news Papers, TV)*

**Declaration about criminal cases**

**(As per the Judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)**

Name and address of candidate : **Nallari Kiran Kumar Reddy,** S/o.Late Amaranadha Reddy,H.NO.3-4,Nagiripalle, H/o.Pathegada, Kalikiri Mandal, Annamayya District.

Name of political party : **BHARATIYA JANATA PARTY**

*(Independent candidates should write "Independent" here)*

Name of Election : **Loksabha General Election 2024**

Name of Constituency : **24, RAJAMPETA PARLIAMENTARY CONSTITUENCY**

I, **Nallari Kiran Kumar Reddy,** S/o.Late Amaranadha Reddy (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

**(A) Pending criminal cases**

| S.NO. | Name of court | Case No. and dated | Status of Case(s) | Section (s) of Acts concerned and brief description of offence (s) |
|---|---|---|---|---|
| 1 | Not applicable since Charge sheet not filed | Crime NO.34/2024 of Rompicherla P.S. Chittoor Dist. Dated: 07-04-2024 | Under Investigation and Charge Sheet not yet filed(Stayed by High Cour as per orders in I.A.Number 2/2024 in criminal petition on : 2955/2024) | Under section 188, 171-F of IPC. Held public meeting without permission on 07-04-2024 at Rompicherla Bus stand. |

**(B) Details about the cases of conviction for criminal offences**

| S.NO. | Name of court & punishment imposed | Description of Offence (s) & date (s) of order (s) | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| | Not applicable since there was no conviction or pendency of any cases in any court taking cognizance of crimes | Not Applicable | Not Applicable |

*In the case of election to council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

**Sd/- NALLARI KIRAN KUMAR REDDY**

**24, RAJAMPETA PARLIAMENTARY CONSTITUENCY.**

## 15 కుటుంబాలు బిజెపిలో చేరిక



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల మండలం రంగసముద్రం గ్రామంలో జరిగిన సమావేశంలో త్రిపుర ఇన్‌చార్జ్ డాక్టర్ సాయిరాం సంతోష్ పాల్గొన్నారు. అనంతరం బలిజ కోటకు చెందిన 15 కుటుంబాలు మాజీ జిల్లా అధ్యక్షులు శ్రీనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ నుండి బీజేపీలోకి చేరాయి. పోతురాజు వెంకటరమణ, గడికోట గురప్ప, తుపాకుల సిద్దయ్య, మంచాల వెంకటేశ్వర్లు, గడికోట చిన్నగురయ్య, గడికోట గురుప్రసాద్, యనమల బ్రహ్మయ్య, చీడిరి రాజేష్,భూమా వీరయ్య, కంభం వెంకటేష్, కొనుకొండ్ల సుధాకర్, యనమల రజిని తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల మండల అధ్యక్షుడు నారిసెట్టి నాగేంద్ర, తాలూకా కో కన్వీనర్ పల్లంశెట్టి పందరి, స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ రమణాచారి, మైనార్టీ మోర్చా జిల్లా నాయకురాలు షకీలా బేగం. మండల జనరల్ సెక్రటరీ వంకదారి జయరాం, బిజెపి, తెలుగుదేశం, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పోస్టల్ బ్యాలెట్ ఎన్నికలు

**రాయచోటి ఫెసిలిటేషన్ కేంద్రంలో 2250 ఓట్లు**

**జిల్లా ఫెసిలిటేషన్ కేంద్రంలో 3188 ఓట్లు**

**రాయచోటి ఫెసిలిటేషన్ కేంద్రంలో పోలైన ఓట్లు 1894**

**జిల్లా ఫెసిలిటేషన్ కేంద్రంలో పోలైన ఓట్లు 1445**

**ఫెసిలిటేషన్ కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**ఫెసిలిటేషన్ కేంద్రంలో వైసిపి, టిడిపి, కాంగ్రెస్ అభ్యర్థులు**



రాయచోటి, మేజర్‌న్యూస్: అన్నమయ్య జిల్లాలో ఓటు హక్కు ఉన్న పిఓ, ఏపీవో, ఓపిఓ, మైక్రో అబ్జర్వర్లుగా ఎన్నికల విధులలో ఉన్న ఉద్యోగులు ఆదివారం నాడు గవర్నమెంట్ హైస్కూల్ డైట్లో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదే విధంగా అన్నమయ్య జిల్లాలో కాకుండా ఇతర జిల్లాలలో ఓటు హక్కు ఉన్న పిఓ, ఏపీవో, ఓఓ, మైక్రో అబ్జర్వర్లుగా ఎన్నికల విధులలో ఉన్న ఉద్యోగులకు నేతాజీ సర్కిల్ దగ్గర ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన జిల్లా ఫెసిలిటేషన్ కేంద్రంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఏ పరిస్థితులలోనైనా ఆదివారం నాడు ఓటు హక్కు వినియోగించుకోలేక పోయిన వారు సోమవారం నాడు ఓటు హక్కును వినియోగించుకోవచ్చు. గవర్న మెంటు హైస్కూల్ డైట్లో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓటర్లను ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. కొంత మంది మాకు ఓటు ఉంది కానీ లిస్టులో పేర్లు లేవని కలెక్టర్ దృష్టికి తీసుకొని వచ్చారు. అందుకు కలెక్టర్ స్పందిస్తూ పోస్టల్ బ్యాలెట్ కు అప్లై చేసుకుని లిస్టులో పేర్లు లేని వారు 7 వ తేదీ ఓటు వేసుకునేందుకు అవకాశం కల్పిస్తా మని హామీ ఇచ్చారు. అంతే కాకుండా డైట్ లో ఉన్న ఫెసిలిటేషన్ కేంద్రంలో తెలుగు దేశం పార్టీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, వైసిపి అభ్యర్థి గడి కోట శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అల్లాబకష్ పరిశీలించారు. ఫెసిలి టేషన్ కేంద్రాల్లో ఎటువంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అర్బన్ సిఐ సుధాకర్ రెడ్డి గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. ఫెసిలిటేషన్ కేంద్రాల సమీపాల్లో భయటి వ్యక్తులను ఎవ్వరిని రానివ్వకుండా గట్టి చర్యలు చేపట్టారు.



## టిడిపి మేనిఫెస్టో చూసి ప్రజలు ఓట్లేయండి

### మెట్టుపల్లె అనురాధ అరుణ, నంద్యాల మీనా



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్: టిడిపి మేనిఫెస్టో చూసి ప్రజలు రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఓట్లేయాలని స్థానిక తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి కుటుంబ సభ్యులు మెట్టుపల్లె అనురాధ అరుణ నంద్యాల మీనా కోమల్ శిల్ప రమణి, ఛమేలి వసంత గురులక్ష్మి, చీమల జ్యోతి తెలిపారు. ఆదివారం వారు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డికి, కడప ఎంపీ అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్ రెడ్డికి మద్దతుగా మునిసిపాలిటీ పరిధిలోని 37వవార్డు శ్రీరాం నగర్ నందు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్డీయే కూటమి అభ్యర్థుల గెలుపు తోనే రాష్ట్ర భవిత ఆధారపడి ఉందన్నారు. కేంద్రంలో బిజెపి నుండి సహాయం పొంది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కుంటుపడిన అభివృద్ధిని కొనసాగించేందుకు టిడిపి అధికారంలోకి రావాలని వివరించారు. కావున ప్రజలు రానున్న సార్వత్రిక ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి ఎంపీగా భూపేష్ రెడ్డిని, ఎమ్మెల్యేగా వరదరాజుల రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మాజీ కౌన్సిలర్ వద్దిబాలుడు వద్దిఓబులేసు మార్తల రఘునాధరెడ్డి వద్ది సుదర్శన్ పొట్టిపాటి గంగాధర్ గురప్ప ఆంజనేయులు సుబ్బయ్య రామకృష్ణ వీరయ్య సునీల్ రాకేష్ శ్రీధర్ నరసింహ భార్గవ్ బిజెపి మహిళా నాయకురాలు భోగా శివకళ్యాణి కుమారి పద్మ లక్ష్మీదేవి శ్రీనివాసులు రెడ్డి పట్టణ మహిళా అధ్యక్షురాలు భోగాల లక్ష్మీనారాయణమ్మ లక్ష్మీ శైలజ తదితరులు పాల్గొన్నారు.

## అరాచక వైసిపి పార్టీని గద్దె దించాలి

### హెూరెత్తించిన వరద, భూపేష్‌ల ప్రచారం



రాజుపాళెం, మేజర్‌న్యూస్: రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీనిగద్దెదించి జగన్ పాలనకు స్వస్తి చెప్పాలని కడప పార్లమెంట్ టిడిపి అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం సాయంత్రం కొర్రపాడు గ్రామంలో టిడిపి ప్రొద్దుటూరు ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి, ఎంపీ అభ్యర్థి భూపేష్ రెడ్డిలను క్రేన్ సహాయంతో గజమాలతో సత్కారం చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో భూపేష్ రెడ్డి మాట్లాడుతూ మంచికి మారుపేరైన పెద్దాయన వరదరాజుల రెడ్డిని ఈ ఎన్నికల్లో అఖండ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. ఎక్కడ చూసినా అభివృద్ధి కుంటుపడిందని చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే అనుకున్న లక్ష్యం నెరవేరుతుందన్నారు. వైయస్ జగన్ వారసత్వ పాలనకు ముగింపు పలికి ఒకసారి ఎంపీగా అవకాశం ఇస్తే ప్రజలకు సేవ చేస్తానన్నారు ఎంపీ,ఎమ్మెల్యే రెండు ఓట్లను సైకిల్ గుర్తుపై వేయాలన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ సొంత చెల్లెలే జగన్ను నమ్మేస్థితిలో లేనప్పుడు ప్రజలు ఎలా నమ్ముతారని ప్రశ్నించారు. జగన్ పాలనలో కరువు వచ్చిన రైతులకు ఎలాంటి సహాయం అందలేదన్నారు. పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయకుండా సొంత సంపాదనకే ప్రాధాన్యత ఇచ్చాడన్నారు. కడప జిల్లా రైతాంగానికి మేలు చేసే రాజోలి రిజర్వాయర్ని కూడా జగన్ విస్మరించాడన్నారు. ఈ ఎన్నికల్లో వైసిపి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను ఇంటికి సాగనంపాలన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న వరదరాజుల రెడ్డి ఆయన తనయుడు నంద్యాల కొండారెడ్డి, భూపేష్‌రెడ్డిలను టిడిపి మండల నాయకుడు ధనిరెడ్డి రామచంద్రారెడ్డి ఘనంగా స్వాగతం పలికారు. ఈ ప్రచార కార్యక్రమంలో పెద్ద ఎత్తున టిడిపి నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు. డప్పుల వాయిద్యాలతో ప్రచారం హెూరెత్తించింది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యుడు తోట మహేశ్వర్ రెడ్డి, బీసీ నేత చల్లారాజగోపాల్ యాదవ్, కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, చెమికల పురుషోత్తంరెడ్డి, సుధాకర్ రెడ్డి, బిజెపి జిల్లా జనరల్ కార్యదర్శి ప్రదీప్ రెడ్డి, అస్మద్, రామసుబ్బయ్య, శ్రీనివాసులరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్సీ గోవిందరెడ్డి విస్తృత ప్రచారం



బద్వేలు మేజర్ న్యూస్: బద్వేలు మండలం తిరువెంగళపురం, పాపిరెడ్డి పల్లె ప్రజలతో మాటమంతి అడుగడుగునా ఎమ్మెల్సీ కి నీరాజనాలు సార్వత్రిక ఎన్నికల ప్రచార భాగంగా వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్య ర్థురాలు సుధమ్మ గారికి ఎంపీ అభ్యర్థి అవినాష్‌రెడ్డికి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని దూసుకుపోతున్నారు. ఉదయం నుండి రాత్రి వరకు ప్రజలతో మమైకమవుతు గత ఐదేళ్ళ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ పాలనను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగుతున్నారు బద్వేలు మండలం, తిరువెంగళాపురం పాపిరెడ్డిపల్లె పాతూరు,గ్రామంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రామసుబ్బారెడ్డి, జడ్పిటిసి పోల్ రెడ్డి,సర్పంచ్ నరసింహ, మండల కన్వీనర్ మల్లేశ్వర్ రెడ్డి, ఉప సర్పంచ్ కృష్ణారెడ్డి, అంకిరెడ్డి,మోహన్ రెడ్డి, మాజీ ఎంపీపీ వెంకటేశ్వర్ రెడ్డి ఆవుల్ రెడ్డి,గంగయ్య,వెంకటేశు, చంద్ర ఓబుల్ రెడ్డి, సుబ్బయ్య,శ్రీనివాసన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, నాగయ్య,సిద్దయ్య, చెన్నయ్య, సుబ్బరాయుడు,శ్రీకాంత్ విశ్వనాధ్ రెడ్డి, రమణ, ఓబులేష్, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ, అభివృద్ధి, కొనసాగేందుకు ఫ్యాన్ గుర్తుకి ఓట్లు వేయండి

### రాచమల్లు రమాదేవి



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: సంక్షేమ పాలన కొనసాగేందుకు ప్రజలు రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకి ఓట్లు వేయాలని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి సతీమణి, కౌన్సిలర్ రాచమల్లు రమాదేవి కోరారు. ఆదివారం ఆమె మున్సిపాలిటీ లోని 26 వ వార్డు నందు ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేవలం వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుండే రాష్ట్రంలో పేద ప్రజలకు నవరత్నాల లబ్ధి జరిగిందని వివరించారు. పేదల పక్షపాతి అయిన వైసీపీ కి ప్రజలు మరో అవకాశం ఇవ్వాలని కోరారు. ప్రజలు రానున్న సార్వత్రిక ఎన్నికలలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రొద్దుటూరు శాసనసభ అభ్యర్థి రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డికి, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కడప పార్లమెంట్ అభ్యర్థిగా వైయస్.అవినాష్ రెడ్డికి ఫ్యాను గుర్తు పై ఓటు వేసి వేయించి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాలగిరి ఖాజా, సౌరెడ్డి, వసుంధర, పవన్, సుబ్బయ్య, సుబ్బమ్మ, ధనుష్, రామయ్య, స్థానిక వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## వైసీపీ మరోసారి గెలిపించాలి



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్: ప్రజలు జరిగిన అభివృద్ధి, పొందిన లబ్ధి చూసి వైసీపీని మరోసారి గెలిపించాలని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి సోదరుడు రాచమల్లు కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన ఎంపిపి శేఖర్ యాదవ్ తో కలిసి ఈనెల 13వ తారీఖున జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో భాగంగా ఈరోజు సోములవారిపల్లి పంచాయతీ సోము లవారిపల్లె గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 5 సంవత్సరాల వైసీపీ పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమం, ప్రొద్దుటూరు లో ప్రతి వార్డులో అభివృద్ధి జరిగిందని వివరించారు. ఇలాంటి పాలనను కొనసాగించేందుకు ప్రజలు రానున్న సార్వత్రిక ఎన్నికలలో వైఎస్ఆర్సిపి పార్లమెంటు అభ్యర్థిగా వైయస్ అవినాష్ రెడ్డిని ప్రొద్దుటూరు వైసీపీ శాసనసభ అభ్యర్థిగా రాచమల్లు శివప్రసాద్ రెడ్డిని ఫ్యాన్ గుర్తుకి ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సోమవారిపల్లె మాజీ సర్పంచ్ గోపిరెడ్డి రమణయ్య, ఒకటవ ఎంపీటీసీ గోటూరు బాల గురమ్మ, నాయకులు వెంకటేష్, సోములవారిపల్లె గ్రామ వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చేనేత రంగాన్ని ఆదుకున్న ఘనత సీఎం జగనన్నదే

## వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్



మదనపల్లె, మేజర్‌న్యూస్ : చేనేత రంగాన్ని ఆదుకున్న నాయకుడు ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డికి చేనేత కార్మికులు అండగా నిలవాలని మదనపల్లి నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్ పిలుపునిచ్చారు. నీరు గట్టువారిపల్లె 33వ వార్డులో కౌన్సిలర్ ఎం.వి.రమణ ఆధ్వర్యంలో ముమ్మ రంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ ప్రచారానికి జడ్పిటిసి ఉదయ్ కుమార్, తొగట కార్పొరేషన్ డైరెక్టర్ శీలం రమేష్ రమణమ్మ,జేసీఎస్ ఇంచార్జ్ అనంత మునిశేఖర్,డాక్టర్ ఏ.వి.సుబ్బారెడ్డి,బండి మనోహర్,పురుం సహదేవ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా నిస్సార్ అహ్మద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలన ఎంతో అద్భుతమని కితాబునిచ్చారు. సంక్షేమ పథకాలతో అన్నివర్గాల ప్రజలకు మేలు చేశారన్నారు.ముఖ్యంగా చేనేత కార్మికులకు నేతన్న నేస్తం పథకం ద్వారా ఏడాది రూ.24 వేలు పెట్టు బడి సాయం అందజేశారని కొనియాడారు.ముఖ్యమంత్రికి ఎన్నికల్లో చేనేత కార్మికులు అండగా నిలవాలన్నారు.అనంతరం కౌన్సిలర్ ఎం.వి.రమణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నవరత్నాలు అనే సంక్షేమ పథ కాలను అమలు చేసి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపారని కొనియాడారు. ఇంత గొప్ప పాలన అందించిన ముఖ్యమంత్రిని ప్రజలు మరోసారి ఆశీర్వదిం చాలన్నారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి వైసీపీ ఎమ్మెల్యే,ఎంపీ అభ్యర్థులైన నిస్సార్ అహ్మద్,మిథున్ రెడ్డిలను గెలిపించా లని కోరారు. ముందుగా ఎమ్మెల్యే అభ్యర్థితోపాటు ఇతర నాయకులకు ఎం. వి.రమణ గజమాలతో అపూర్వ స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీడీపీలో చేరికలతో బలోపేతం

## టీడీపీ ఎంపి అభ్యర్థి భూపేష్ సుబ్బిరామిరెడ్డి



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ : టీడీపీ పార్టీలో చేరికలతో అమృతనగర్ లో టిడిపి మరింత బలోపేతం అయిందని టిడిపి కడప ఎంపీ అభ్యర్థి చదిపిరాళ్ళ భూపేష్ సుబ్బిరామిరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని అమృతనగర్ లో ఆయన, మాజీ ఎంపిపి నంద్యాల రాఘవరెడ్డి ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు తెలుగుదేశంపార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డికి మద్దతుగా స్థానిక పంచాయితీ సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి సమక్షంలో షేక్ బాబావల్లి,తన అనుచరులు దాదాపు 150 కుటుంబాలు వైసిపి నుండి తెలుగుదేశంపార్టీలో చేరారు. వారందరికీ టిడిపి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరినవారిలో షేక్ ఖాదర్ బాషా, షేక్ నూరబాషా (గోర), షేక్ ఫయాజ్, సాయి, కిషోర్, అజీజ్, చరణ్, షారుక్, షేక్ మున్నా, బాబా, సలీం షేక్ సద్దాం, పవన్, కమాల్, హుస్సేన్ పీర్, షేక్ ఇస్మాయిల్, చిన్న రెడ్డి, ప్యారిజాన్, రసూల్ బీ, షేక్ గౌసియా, షేక్ మహచన్, షేక్ నూరజహాన్, లక్ష్మి, సుబ్బమ్మ, నాగ్గమ్మ తదితరులు వున్నారు. వారంతా టిడిపి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేస్తామని వివరించారు. ఎంపీ అభ్యర్థి భూపేష్ సుబ్బిరామిరెడ్డి మాట్లాడుతూ టిడిపి సూపర్ సిక్స్ పథకాలు తమ విజయావకాశాలను పెంచాయని, దీంతో ప్రజలు పార్టీలో చేరుతున్నారని వివరించారు. వీరందరికీ పార్టీ అండగా వుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మల్లెల లింగారెడ్డి మండల కన్వీనర్ బోడేల బాబుల రెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ వియస్ ముక్తియార్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జబీబుల్లా పాల్గొన్నారు.

# షాజహాన్ బాషా,కిరణ్ కుమార్ రెడ్డిలను గెలిపించండి

## కోళ్లబైలులో టిడిపి శ్రేణులు ముమ్మర ప్రచారం



మదనపల్లె, మేజర్‌న్యూస్ : ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే,ఎంపీ అభ్యర్థులైన షాజహాన్ బాషా,నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిలను గెలిపించాలని మదనపల్లి మండలం, కోళ్లబైలు పంచాయతీలో నియోజకవర్గం బిసి సెల్ అధ్యక్షులు ముసలికుంట నాగయ్య ఆధ్వర్యంలో ముమ్మర ఎన్నికల ప్రచారం నిర్వ హించారు. ఈ ప్రచార కార్యక్రమంలో అధిక సంఖ్య మహిళలతో కలసి ఇం టికి వెళ్లి ఓటర్లను కలుసుకొని కరపత్రాలు అందిస్తూ మేనిఫెస్టోను వివరిం చారు. అంతే కాకుండా ఈ నెల 13వ తేదీన జరుగబోవు ఎన్నికల్లో ప్రజలు అసెంబ్లీకి సైకిల్ గుర్తుపైన,పార్లమెంటుకు కమలం గుర్తుపైన ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా టీడీపీ బీసీ సెల్ మదనపల్లి నియోజకవర్గ ఆధ్యకులు ముసలికుంట నాగయ్య మాట్లా డుతూ తెలుగుదేశం,బీజేపీ,జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా కు సైకిల్ గుర్తు పైన మరియు రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం కమలం గుర్తుపైన వేసి గెలిపించు కొంటేనే ప్రజలందరికీ మంచి జరగడంతోపాటు అభివృద్ధి పరుగులు పెడుతుం దన్నారు.కావున షాజహాన్ బాషాను భారీ మెజారిటీతో గెలిపించు కోవాలని ప్రజలను కోరారు.అలాగే రాజంపేట పార్లమెంట రూపురేఖలు మారాలన్న దీర్ఘకాలక సమస్యలు పరిష్కారం కావాలన్నా నల్లారి కిరణ్ కుమార్ రెడ్డితోనే అది సాధ్యమవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మదనపల్లి టీడీపీ పార్టీ పట్టణ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎం.నాగరాజు,మరియు పెద్ద సంఖ్యలో మహిళ కార్యకర్తలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అమర, సాంబ, శివ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం ఎన్డీఏ కూటమితోనే సాధ్యం



సిద్ధవటం,మేజర్ న్యూస్ : చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటే ఎన్డీఏ కూటమితోనే సాధ్యమవుతుందని రాజంపేట కూటమి టిడిపి అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమ ణ్యం, తిరుపతి నియోజకవర్గ జనసేన పార్టీ పరిశీలకుడు అతికారి కృష్ణ అన్నారు. మండలంలోని మాధవరం-1 గ్రామపంచాయతీ లోని, పార్వతీపురం, రామకృష్ణాపురం, వెంకటేశ్వరపురం, మాధవరం,ఎస్ కేఆర్ నగర్, గ్రామాల లో ఎన్డీఏ కూటమి అభ్యర్థులను, గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ముందుగా రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం పార్వతీపురం గ్రామంలో వెలి సిన భద్రావతి భావనారాయణ స్వామి,శీతల గంగమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారాన్ని నిర్వ హించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి మాట్లాడు తూ, వైసీపీ ప్రభుత్వంలో, చేనేత కార్మికుల ముడి సరు కులు ధరలు అమాంతంగా పెరిగిపోయాయి అన్నారు గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంల, కిలో పట్టుధర రూ. 3,500, ఉండగా ప్రస్తుత ప్రభుత్వంలో రూ, 6,500 రూపాయలు పెంచి చేనేత కార్మికుల నడ్డి విరిచారన్నారు. మళ్లీ చేనేత కార్మికుల సమస్యలపై బయటపడాలంటే ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావాలన్నారు, జనసేన నేత కృష్ణ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో ఎన్డీఏ కూటమికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు కార్యకర్తల్లో ఉత్సాహం చూస్తూ ఉంటే కూటమి అభ్యర్థులు విజయం సాధించినట్లుగాఉందన్నారు,కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు మేలు చేస్తా యన్నారు, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎలాంటి నిబంధన లేకుండా కుల మతాలకు అతీతంగా అర్హులైన వారందరికీ దుల్హాన్ పథకం పెళ్ళికానుక ఇలాంటి పథకాలు అందరికీ అందరికీ చేరువయ్యే విధంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది అన్నారు ఆలీ నగర్ మహబూబ్నగర్, వెంకటేశ్వరపురం యువత పార్టీలో చేరిక ఎన్డీఏ ప్రభుత్వంలో చేరడం సంతోషకరమని ఆయ న అన్నారు కూటమి అభ్యర్థులు,ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమా ర్ రెడ్డిలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో వాణిజ్య రాష్ట్ర నిర్వహణ కార్యదర్శి గంజి సుబ్బరాయుడు, జనసేన రాష్ట్ర చేనేత వికాస కార్యదర్శి రాటాల రామయ్య, పార్లమెంట్ వాణిజ్య విభాగపు అధికార ప్రతినిధిచలపాటి చంద్ర, రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధికార ప్రతినిధి జింక శివ,మాజీ ఉప మండల అధ్యక్షుడు మాసా బాలకృష్ణ, ఆసుపత్రి అభి వృద్ధి సలహా కమిటీ మెంబర్ మల్లు వెంకటసుబ్బారెడ్డి, వా ర్డు మెంబర్ ప్రతినిధిబండి ఓబులేసు,మాజీ జడ్పిటిసి సభ్యులుచలమయ్య యాదవ్, పార్లమెంట్ ఉపాధ్యక్షులు పు త్త రామచంద్రయ్య కార్యదర్శినాగ మునిరెడ్డి, తెలుగు యు వత మాజీ ఉపాధ్యక్షులు కుప్పాల వెంకటసుబ్బయ్య,పార్టీ సీనియర్ నేతచెంచయ్య నాయుడు, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి,మాజీ సర్పంచ్ రాజశేఖర్ యాదవ్, రాజంపేట నియోజకవర్గ యువ నాయకులు దారపునేని రాజేష్ నాయుడు (రాజా) జ్యోతి వెంకటసు బ్బారెడ్డి,సిద్ధవటం సర్పంచ్ ప్రతినిధి బి ఓబులయ్య,చిన్న వెంకటయ్య,ఎం.నాగరాజు,పోలిశెట్టి శ్రీనివాసులు, అయ్య ప్పనాయుడు, ఆవుల నాగేంద్ర, పసుపులేటి గంగయ్య, విజయ్, తదితర మండల ఎన్డీఏ కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంటింటి ప్రచారంలో సుగవాసి ప్రసాద్ బాబు



కడప/ సుండుపల్లె, మేజర్‌న్యూస్: సుండుపల్లె మండ లం పొలిమేర పల్లి గ్రామసర్పంచు శ్రీనివాసులరెడ్డి, పాప రాజుపల్లె గ్రామానికి చెందిన రెడ్డిరామరాజుల ఆధ్వర్యం లో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసా ద్‌బాబు ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో భాగంగా ఆయా గ్రామా ల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆయన ఓటర్లతో మాట్లాడుతూ రాజంపేట టిడి పి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆయన సోదరుడు సుగవాసి బాలసు బ్రమణ్యం పోటీ చేస్తున్నారని ఓటర్లంతా ఆయనను ఆద రించి గెలిపించాలని తెలిపారు. అలాగే టిడిపి అధికారం లోకి వస్తే మ్యానిఫెస్టోలో చెప్పిన విధంగా అన్ని సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. సూప ర్ సిక్స్ పథకాల ద్వారా ఆయా గ్రామాలు, సామాజిక సంక్షేమం, అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. అరాచక జగ న్ మోహన్ రెడ్డి పాలనను గద్దెదించాలంటే ఓటు అనే ఆయుధాన్ని వినియోగించి టిడిపికి అండగా నిలవాలన్నా రు. ప్రతి ఒక్కరూ టిడిపిని ఆదరించి సుగవాసి బాల సుబ్రమణ్యాన్ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మహేష్ రాజు, నాగరాజు, చంద్రశేఖర్ రాజు, శివనాగరాజు, వెంకటరామరాజు, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ సభకు కనీవినీ ఎరుగని ఏర్పాట్లు

## మీటింగ్ కో- ఇన్‌చార్జి ఓసూరి కిరణ్ కుమార్

మదనపల్లె, మేజర్‌న్యూస్ : ఏపీలో ఎన్డీఏ కూటమి అధికారమే లక్ష్యంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎన్నికల ప్రచారంలో భాగస్వామి అవుతున్నారు.ఇందులో భాగంగా మే 8వ తేదీ (బుధవారం) రాజంపేట పార్లమెంటు పరిధిలోని కలికిరిలో జరగబోవు సభకు కనీవినీ ఎరుగని రీతిలో ఏర్పాట్లు చేస్తున్నట్లు మదనపల్లి పట్టణానికి చెందిన మీటింగ్ కో-ఇంఛార్జి ఓసూరి కిరణ్ కుమార్ పేర్కొన్నారు.బిజెపి జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్,మోడీ సభ ఇంఛార్జ్ డాక్టర్ పొత్తూరి శ్రీకాంత్,జిల్లా కలెక్టర్,పోలీసు భద్రతాధికారులు తదితరులతో కలిసి ఆదివారం ఆయన ఏర్పాట్లు పరిశీలించారు.ఈ సందర్భంగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఏపీలో అరాచక వైకాపా పాలనను అంతమొందించేందుకు బిజెపి-జనసేన-టిడిపి కలిసి ఎన్నికల బరిలో పోటీ చేస్తున్నాయన్నారు.ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో దేశం ఎంతో అభివృద్ధి సాధించిందన్నారు.ఏపీ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలంటే బిజెపి సహకారం ఎంతో అవసరం అన్నారు.ఇప్పటికే రాష్ట్రాభివృద్ధి కోసం తగినన్ని నిధులను కేంద్రం మంజూరు చేసిందన్నారు.ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చేతకానితనంతో ఏపీ అభివృద్ధిలో వెనుకబడిపోయిందని విమర్శించారు.ఈ సభకు ప్రధాని మోడీతో పాటు చంద్రబాబు నాయుడు,జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మూడు పార్టీల ప్రముఖులు హాజరవుతారన్నారు.కావున ఈనెల 8న కలికిరిలో జరిగే భారీ బహిరంగ సభకు జిల్లా నలుమూలల నుండి మూడు పార్టీల నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## మాల మహానాడు యోనారాజుకు సన్మానం



కడప సిటీ మేజర్‌న్యూస్: మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు యోనారాజు ఆదివారం కడప పర్యటన సందర్భంగా స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు ఆయనను కలిసి ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా యోనారాజు మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించామని తెలిపారు రాష్ట్ర వ్యాప్తంగా తిరిగి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని మరో సారి అధికారంలోకి తెచ్చేందుకు కృషి చేస్తానని చెప్పారు ముఖ్య మంత్రి గా వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని రెండోసారి చూడాలనే కోరికతో ప్రజలు ఉన్నారని చెప్పారు ఇందులో ఆపార్టీ నాయకులు లక్ష్మీ నారాయణ,పులిమి ప్రసాద్,బియ్యాల లారెన్స్ తదితరులు పాల్గొన్నారు.

## సాయుధ బలగాలతో పోలీసు కవాతు

### వేంపల్లె సీఐ చాంద్ బాషా



వేంపల్లె, మేజర్‌న్యూస్: జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌసల్, పులివెందుల డిఎస్పీ వినోద్ కుమార్ ఆదేశాల మేరకు వేంపల్లె సిఐ చాంద్ బాషా ఆధ్వర్యంలో సాయుధ బలగాలతో పోలీసులు కవాతు నిర్వహించారు. 2024 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఆదివారం మండలంలోని సమస్యాత్మక ప్రాంతాలైన అలవలపాడు, రామిరెడ్డిపల్లి, ముతుకూరు, వెలమవారిపల్లి, బక్కన్నగారిపల్లి గ్రామాల్లో, అలాగే వేంపల్లె పట్టణంలోని ప్రధాన వీధుల్లో సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ కొనసాగింది. ఈ సందర్భంగా సిఐ చాంద్ బాషా మాట్లాడుతూ భయం లేకుండా ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని, ప్రజలకు తాము అండగా ఉన్నామని స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ప్రజల రక్షణ, ప్రశాంత ఎన్నికల నిర్వహణ తమ బాధ్యత అని పేర్కొన్నారు. గొడవలు, అల్లర్లు సృష్టిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రవీణ్ కుమార్, ఆర్ ఎస్సై చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

## కెరీర్ సక్సెస్ పై విద్యార్థులు ఒక అంచనా కలిగి ఉండాలి

కురబలకోట, మేజర్‌న్యూస్ : అంగళ్లు సమీపంలోని మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్) కళాశాలలోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (డేటా సైన్స్) విభాగం వారు ఆదివారం (రోడ్ మ్యాప్ టూ సక్సెస్ ఇన్ ఐటీ కెరీర్ పాత్ వేస్) అనే అంశంపై గెస్ట్ లెక్చర్‌ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సనుగా కటకం గోపి,ప్రోడక్ట్ ఓనర్,విక్టోరియా సీక్రెట్ కో, బెంగుళూరు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వారి కెరీర్ సక్సెస్ కు ఇప్పటి నుంచి ఒక అంచనా వేసుకోవాలన్నారు. మొదటగా వారు ఎంచుకొనే ఫీల్డ్ ఎంతో ముఖ్యమని,ఆ ఫీల్డ్ లోనే ఉన్న ఒడిదొడుకులను సైతం వారు అర్థం చేసుకోనేలా ఉండాలన్నారు. విద్యార్థులు ముఖ్యంగా ఇంటర్వ్యూల సమయంలో వారు వెళ్లే పరిశ్రమ అంచనాలను అర్థం చేసుకోవడం,సాంకేతిగా పరిజ్ఞానాన్ని పెంపొందిచుకోవడం చాలా ముఖ్యమని అన్నారు.ఇంటర్వ్యూ సవాళ్లను సమర్థవంతంగా నావిగేట్ చేయడానికి అవసరమైన నైపుణ్యాలు విద్యార్థులకు అవసరమని,ఇంటర్వ్యూ ప్రిపరేషన్‌పై ఆచరణాత్మక మార్గదర్శకత్వం,రోజు మరియు దానికి ముందు విద్యార్థులు ఇంటర్వ్యూ ప్రిపరేషన్ యొక్క సూక్ష్మ నైపుణ్యాలపై విలువైన అంతర్దృష్టులను కనుగొనడం విజయానికి అవసరమైన కీలక నైపుణ్యాలు మరియు వ్యూహాలను పైవిద్యార్థులకు నొక్కి చెప్పాడు.కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్,డాక్టర్ సి.కమాల్ బాషా,డాక్టర్ ఎస్.కుసుమ,డాటా సైన్స్ విభాగాధిపతి, కో-ఆర్డినేటర్ల మంజుల ప్రభాకరన్,అసిస్టెంట్ ప్రొఫెసర్,డిపార్ట్‌మెంట్ ఆఫ్ డేటా సైన్స్,జి.రాజ్‌కుమార్,అసిస్టెంట్ ప్రొఫెసర్,డిపార్ట్‌మెంట్ ఆఫ్ డేటా సైన్స్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు

## ముప్పాల, ఈశ్వరయ్య, బెల్లం కొండ శ్రీనివాసులు

రాజంపేట మేజర్‌న్యూస్ : అగ్రిగోల్డ్ బాధితులకు పూర్తి న్యాయం జరిగే పోరాటం ఆగదని అగ్రిగోల్డ్ కస్టమర్స్, ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు ముప్పాల నాగేశ్వరరావు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి ఈశ్వరయ్య, వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బెల్లం కొండ శ్రీనివాసులు తెలిపారు. ఆదివారం అగ్రిగోల్డ్ బాధితుల సమావేశం స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో సుబ్బరాజు అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలోని పలువురు అసోసియేషన్ బాధ్యులు, బాధితులు పాల్గొని అగ్రిగోల్డ్ కంపెనీకి వేలకోట్ల ఆస్తులు ఉన్నప్పటికీ రాష్ట్ర ముఖ్యమంత్రి తన హామీని అమలు చేయకపోవడం దారుణం అన్నారు.స్థానిక అసోసియేషన్ నేత కట్టా కృష్ణయ్య మాట్లాడుతూ మరణించిన బాధితులకు పది లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా అని చెప్పి ఒకరికి కూడా పరిహారం ఇవ్వకుండా సీఎం మోసగించారని ఆవేదన వ్యక్తం చేశారు.మరణించిన బాధితుడు బీ. ప్రసాద్ కుమార్తె బి.శివజ్యోతి గద్గద స్వరంతో మాట్లాడుతూ తన తండ్రి మరణించి మూడు సంవత్సరాలు దాటినా ప్రభుత్వం ఎలాంటి సహాయం అందలేదని, ఇద్దరి ఆడ పిల్లలును చదివిస్తూ తన తల్లి నరకయాతన పడుతోందని, ఆవేదన వ్యక్తం చేసింది.నియోజకవర్గంలోని పలు మండలాలు నుంచి పాల్గొన్న భాధితులు మాట్లాడుతూ తమకు పూర్తి న్యాయం జరిగే వరకూ ప్రభుత్వాలపై పోరాటం కొనసాగిస్తూ న్యాయపరమైన పోరాటం కూడా చేయాలని సూచించారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు



జి ఈశ్వరయ్య మాట్లాడుతూ రాజంపేట నియోజకవర్గంలో పోటీ చేస్తున్న సీపీఐ అభ్యర్థి బుక్కే విశ్వనాథ్ నాయక్ కు మద్దతు ఇచ్చి గెలిపించాలని కోరారు.నియోజకవర్గ ఇండియా కూటమి అభ్యర్థి బుక్కే విశ్వనాథ్ నాయక్ మాట్లాడుతూ అగ్రిగోల్డ్ బాధితుల తరపున అసోసియేషన్ చేసిన పోరాటం ఒక నూతన చరిత్రక సృష్టించిందన్నారు.సీపీఐ అభ్యర్థిగా తమకు మద్దతు ఇవ్వమని కోరుతూ బాధితులకు న్యాయం జరిగే వరకు మీతో ఉంటానని వాగ్దానం చేశారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బెల్లం కొండ శ్రీనివాసులు, సీపీఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్ నరసింహులు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, ఏఐటీయూసీ రాజంపేట నియోజకవర్గ కార్యదర్శి ఎం ఎస్ రాయుడు,కరణం మల్లికార్జున,పెంచలయ్య, మల్లిక, నదియా, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ప్రభుత్వ ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్



రైల్వే కోడూరు, మేజర్ న్యూస్ : రైల్వే కోడూరు లో హెచ్ ఎం ఎం హై స్కూల్ లో ఉదయం 9 గంటలకు ప్రారంభమైన ఓటింగ్.. ఒక్కొక్కరు పది నిమిషాల సమయం పట్టింది. నియోజకవర్గంలో 1604 ఓట్లు ఉన్నట్లు ఎన్నికల అధికారి లీలారాణి తెలిపారు. రైల్వే కోడూరు సిఐ టి. బాబు ముందస్తు చర్య లు తీసుకొని పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఓటు వేసేందుకు ప్రభుత్వ ఉద్యోగులు భారీ ఎత్తున తరలివచ్చారు.

## మే ఐ హెల్ప్‌యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంత్యక్రియలు



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్: లక్షుమ్మ అనే మహిళ గవర్నమెంట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ అనారోగ్యంతో మరణించగా అంతిమ సంస్కరణలు చేయడానికి బంధువులు ఎవరు ముందుకు రాకపోవడంతో హాస్పిటల్ సిబ్బంది మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఫౌండర్ మోరే లక్ష్మణ్ రావు ని సంప్రదించగా వారు వెంటనే స్పందించి ఆదివారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ...ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ ఫౌండర్ మోరే లక్ష్మణ్ రావు, సి ఇ ఓ మల్లికార్జున,టౌన్ సెక్రటరీ నరేంద్ర కుమార్,వల్లి,చంద్రశేఖర్, కృప అగ్ని షారున్ ట్రస్ట్ సభ్యులు సుమన్ బాబు,శ్రీ రామ్, తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు... మా శ్రీ అమ్మ శరణాలయం లోని వృద్ధులకు సహాయం చేయదలచిన ఎవరైనా దాతలు ఉంటే 91 82972 53484, 91 9182244150. ఈ నెంబర్లను సంప్రదించ వలసిందిగా కోరారు.

## మందకృష్ణ సభకు తరలిన ఎమ్మార్పీఎస్ నాయకులు...



ములకలచెరువు, మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా రాయచోటి కేంద్రంలో ఆదివారం జరిగిన మాదిగల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పాల్గొన్నారు. ఈ సమావేశానికి తంబళ్లపల్లి నియోజకవర్గం నుండి ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ అధ్యక్షులు ప్రతాప్ కుమార్, ఎమ్మెస్పీ నియోజకవర్గ ఇన్చార్జ్ తిరుపాల్ మాదిగలు మాట్లాడుతూ మదనపల్లి పుంగనూరు తంబళ్లపల్లి పీలేరు రాయచోటి రైల్వేకోడూరు రాజంపేట నియోజకవర్గాలకు చెందిన ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలతో మాదిగల ఆత్మీయ సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. . గతంలో 2000 సంవత్సరం నుండి 2004వ సంవత్సరం వరకు నాలుగు సంవత్సరాల పాటు ఎస్సీ వర్గీకరణను తెలుగుదేశం ప్రభుత్వం అప్పట్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కొనసాగించినట్లు తెలిపారు. అయితే మళ్లీ ఎస్సీ వర్గీకరణ కోసం కేంద్రంలో బిజెపి పార్టీ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీలు ఎస్సీ వర్గీకరణ కోసం అండగా నిలబడడంతో త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో కేంద్రంలో మోడీ ప్రభుత్వానికి, రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి అండగా ఎమ్మార్పీఎస్ నిలబడుతుందన్నారు. ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు పూర్తిస్థాయిలో శ్రమించి ఆఆ నియోజకవర్గాలలోని మాదిగ పల్లెలో మాదిగలను చైతన్యపరిచి తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీలకు చెందిన ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించేలా చూడాలని దిశా నిర్దేశం చేశారు. రాయచోటి జిల్లా కేంద్రంలో జరిగిన మాదిగల ఆత్మీయ సభకు తంబళ్లపల్లె నియోజకవర్గం నుండి ఆత్మీయ మహాసభకు పాల్గొన్న వారిలో మండలంకు చెందిన ఎంఆర్పిఎస్ నాయకులు సదుం వెంకటప్ప, మల్లెల రవి, చంద్ర, వెంకటప్ప మల్లికార్జున బొజ్జప్ప, లక్ష్మన్న, శివమణి, విజయ్ కుమార్, నరసింహులు, కుమార్, జయమ్మ, అంజి,రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బోనాల పండుగ

ముద్దనూరు మేజర్ న్యూస్: స్థానిక ఎస్సిగిరి కాలనీలో ఆదివారం ఘనంగా బోనాల పండుగ జరిగింది. వివరాల్లోకి వెళితే దాదాపు 55 సంవత్సరాల క్రితం శ్రీరామ దేవాలయం నిర్మాణం జరిగింది. ఆ దేవాలయం మళ్లీ పునర్ నిర్మాణం, విగ్రహ ప్రతిష్ట చేసి గురువారానికి 41 రోజు కావడంతో కాలనీవాసులు ఆగమన శాస్త్ర నియమ నిబంధన లు పాటించి శుక్రవారం, శనివారం, శాశ్వతంగా వడపప్పు, పానకాలు, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. శనివారం రాత్రి శ్రీ రామచంద్ర సమేత, లక్ష్మణ, ఆంజనేయ స్వామి, విగ్రహాల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు.